నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 01 జూన్ 2024 | పేజీలు 9

# ముగిసిన పెన్నహోబిలం బ్రహ్మోత్సవాలు...

ఆమిద్యాలకు వెళ్లిన శ్రీవారి ఉత్సవ విగ్రహాలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు బహుళ అష్టమి శుక్రవారం ఘనంగా ముగిశాయి. 2024 మే 20 తేదీ శుద్ధ ద్వాదశి సోమవారం ఆమిద్యాల నుండి క్షేత్రానికి చేరిన శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు గుండురావు ఆధ్వర్యంలో తిరిగి శ్రీవారి ఉత్సవమూర్తులను ఆమిద్యాలకు చేర్చే క్రతువును శాస్త్రోక్తంగా జరిపారు. సుప్రభాత సేవలో భాగంగా వేకువ జామునే అర్చకులు మయూరం

మిగతా 4లో

# లక్ష్మీ "డీల్" ధమాల్!!

ఇది సర్వే నెంబర్ 14 అనధికారిక వెంచర్‌లో కొత్తకోణం

రూ.2 కోట్లు..
గడువు మూడు రోజులు

- 4న ముహూర్తం ఖరారు
- ఒకవైపు కౌంటింగ్ మరోవైపు డెమాలిషన్‌కు రంగం సిద్ధం
- ఆ పాలకుడి ఆదేశాలకు ఆ స్థానిక అధికారి జీ హుజూర్
- ఇచ్చేందుకు సిద్ధం అంటూనే చాపకింద నీరులా రియల్ వ్యాపారులు





" ఆ స్థానిక పంచాయతీ అధికారి ఆ పాలకునికి కట్టప్ప. ఆయన కూర్చోమంటే కూర్చుంటాడు. వెళ్ళిపో అంటే వెళ్ళిపోతాడు. బాగా రావాలి వసూళ్లు కావాలి అంటే అలాగే జీ హుజూర్ ప్రభు అంటూ తన విధేయత ఆ పాలకుని వద్ద చాటుకుంటుంటాడు. ఈ విషయం ఆ పంచాయతీ పరిధిలో ఏ ఒక్కరిని అడిగినా ఇట్టే చెప్పేస్తారు.

అనంతపురం, మేజర్ న్యూస్: ఇతను చేయాల్సిన విధులు ఎప్పుడో మానేసి, ప్రజల వద్ద సైతం నిర్లక్ష్యపు ధోరణితో తాను నిజాయితీకి నిలువుటద్దమని చెప్పుకుంటూనే తన పరిధిలో వేసిన రోడ్లు, కాలువలు వారానికే చీలిపోతున్న చూస్తూనే ఓ చాయ్ మహల్ లో కాఫీ తాగి కాసేపు తన అనుచరులతో ముచ్చటించి వచ్చేటివన్ని వసూలు చేసుకొని అదే తన విధి నిర్వహణ అన్నట్లుగా

04 పేజీలో

# ఓటమి భయంతోనే సజ్జల రెచ్చగొట్టే వ్యాఖ్యలు

సజ్జలకు భవిష్యత్ తెలిసిపోయింది



కదిరి, మేజర్ న్యూస్: చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ల సమావేశంలో ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలు సభ్య సమాజం ప్రజాస్వామ్యవాదులు అసహ్యించుకునే రీతిలో ఉన్నాయని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తం గా ఎన్డీఏ కూటమి

మిగతా 3లో

- సజ్జల వ్యాఖ్యలు సభ్య సమాజం ప్రజాస్వామ్యవాదులు అసహ్యించుకునే రీతిలో ఉన్నాయి
- ఓటమిని తట్టు కోలేక సజ్జల రెచ్చగొట్టే వ్యాఖ్యలు
- టిడిపి శ్రేణులకు విజ్ఞప్తి చేస్తున్నా ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు ప్రేరేపించినా సంయమనం పాటించాలి
- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట

# ఉలిక్కిపడ్డ వైద్యులు!!



టౌన్ షిప్‌కి వైద్యుల నల్లధనం కథనంపై సర్వత్రా చర్చ

- ఆరా తీసిన నిఘా, దర్యాప్తు వర్గాలు
- గెలిస్తే ఓకే ఓడితే? ఆ ముఖ్యనేత కుటుంబంలో టెన్షన్
- గెలవడమే తరువాయి వేటకు సిద్ధమంటున్న పసుపు నేతలు
- ఏం భయం లేదనీ ఓ మొబైల్ ఫోన్ అధినేత వైద్యులకు అభయం

అహుడా నుండి తాత్కాలిక నోటీసులకు సర్వం సిద్ధం

04 పేజీలో

" ప్రాణాలు కబళించే కోవిడ్ సమయంలో కనికరం చూపించాల్సిన వైద్యులు పలువురు అక్రమ కాసుల కోసం కక్కుర్తి పడ్డారు. ఆ సమయంలో ధనార్జనే లక్ష్యంగా రూ.లక్షలు కాదు రూ. కోట్లు ఆర్జించి ప్రభుత్వానికి దొంగ లెక్కలు చూపుతూ అనంత రూరల్ పరిధిలోని ఓ టౌన్ షిప్‌కి నల్లధనాన్ని పారించారు. ఇదే విషయంపై 'మేజర్ న్యూస్' నేటి దినపత్రిక సూర్య "టౌన్ షిప్ కి నల్లధనం!!", ఐటీ జీఎస్టి శాఖల కళ్ళకు గంతులు, అహుడా నుండి గోరంత అనుమతి కొండంత నిర్మాణాలు, తప్పుడు లెక్కలతో రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయానికి గండి అంటూ ప్రముఖంగా ఒక కథనాన్ని జిల్లా ఎడిషన్ లో ప్రచురించడం జరిగింది. "

అనంతపురం, మేజర్ న్యూస్

కథనం ప్రచురణ పై ఉలిక్కిపడ్డ వైద్యులు ఎవరు అటు రారు.. ఎవరు పట్టించుకోరు ఇక ఏం భయం లేదు. అందించాల్సిన వారికి అన్నీ అగ్ర తాంబూలంలో మరింత అందించామన్న ధీమాతో నిబంధనలకు విరుద్ధంగా ఇష్టం వచ్చినట్లు ఆ టౌన్ షిప్ లోని విల్లాలకు రూ. కోట్లలో ధరలు నిర్ణయించి విలాస జీవితం అంటే ఇలా ఉంటుంది అన్నట్లుగా రుచి చూపిస్తామం టూ నేటికీ ఆ ప్రాంతంలో దాదాపు 110 ఎకరాల్లో విచ్చలవిడిగా



# ఐదేళ్లు పోలీసులు ఎవరి కనుసన్నల్లో పని చేశారు



ఎన్నికలు ప్రశాంతంగా జరగడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారా?
మేము చెబితే.. పోలీసులు, ఎన్నికల అధికారులు వింటారా?
ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి, అతని అనుచరగణంపై
మాజీ మంత్రి పరిటాల సునీత ధ్వజం
ఫ్యాక్షనిస్టుల స్వభావంతో, రెచ్చగొడుతున్నది ఎవరో అందరికీ తెలుసు
ఐదేళ్లు ప్రజల మధ్య ఉన్నాం కాబట్టే.. మాకు ఓట్లు వేశారు
వెంకటాపురంలో మీడియాతో మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, మేజర్ న్యూస్: ఐదేళ్ల పాటు పోలీసులను, వ్యవస్థలను అడ్డం పెట్టుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరించిన ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి... ఇప్పుడు పోలీసులు, ఎన్నికల కమిషన్ నిక్కచ్చిగా, నిజాయి తీగా పని చేయడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని.. వెంకటాపురంలో ఏర్పాటు చేసిన మీడియా

మిగతా 2లో

# కౌంటింగు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు

ప్రతి ఒక్కరూ తప్పకుండా ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలి... ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు
: జిల్లా ఎస్పీ గౌతమిశాలి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జెఎన్టీయులో జిల్లాలో ఇటీవల జరిగిన ఎన్నికలకు సంబంధించిన కౌంటింగు జూన్ నెల 4 వ తేదీన నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. జిల్లా యంత్రాంగంతో కలిసి కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా అన్నిరకాల బందోబస్తు చర్యలు చేపట్టారు. అనంతపురంలో శుక్రవారం కేంద్రసాయుధ బలగాలుచే నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ గౌతమిశాలి మాట్లాడారు. పోటీ అభ్యర్థులు, ఏజెంట్లు కౌంటింగు సిబ్బందితో సహకరించి ప్రక్రియ సాఫీగా జరిగేలా కృషి చేయాలని, కౌంటింగ్ జరిగే జెఎన్టీయు, పరిసరాలు... స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన మూడంచెల భద్రత కొనసాగిస్తున్నాం... ప్రత్యేక పార్టీలతో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. కౌంటింగ్ సెంటర్ వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఎవరు గుంపులుగా గుమిగూడి ఉండరాదు. అదేవిధంగా... "30 పోలీస్ యాక్ట్" అమల్లో ఉంది కావున అనుమతి లేకుండా ఎవరు ర్యాలీలు సభలు సమావేశాలు నిర్వహించరాదన్నారు.

మిగతా 3లో

# ఎవరి కనుసన్నల్లో పని చేశారు

▸▸ మొదటి పేజీ తరువాయి

సమావేశంలో మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. మా కనుసన్నల్లో పోలీసులు బైండోవర్లు చేస్తున్నారని చెప్పడం అతను అతని అనుచరుల దిగజారుడుతనానికి నిదర్శనంగా ఉందన్నారు. ఎన్నికల కమిషన్, పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించారు కాబట్టే.. రాప్తాడులో ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయన్నారు. నియోజకవర్గంలో ఎన్నో సమస్యాత్మక గ్రామాలు ఉన్నప్పటికీ పోలీసులు ముందు జాగ్రత్తలతో చిన్న గొడవ కూడా లేకుండా చేస్తున్నారన్నారు. ప్రస్తుతం ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో జిల్లాలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కొంతమందిని బైండోవర్లు చేస్తున్నారన్నారు. ఎన్నికల తర్వాత కొన్ని ప్రాంతాల్లో జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకుని.. అధికారులు ఈ చర్యలు తీసుకోవడం సహజమన్నారు. కేవలం వైసీపీ వారిని మాత్రమే బైండోవర్ చేస్తున్నారని చెప్పడం ఎంత మాత్రం సరికాదని.. ఇందులో టీడీపీకి చెందిన వారు కూడా ఉన్నారన్నారు. తోపుదుర్తిలో ఎన్నికల ముందు మీరు చేసిన దౌర్జన్యాలు, దాడులను దృష్టిలో ఉంచుకునే పోలీసులు ముందు జాగ్రత్తలు తీసుకున్నారని.. అదే మద్దల చెరువు లాంటి సమస్యాత్మక గ్రామంలో కేవలం ఒక్క మహిళా పోలీస్ మాత్రమే ఉన్నారన్నది మర్చిపోవద్దన్నారు.

### ఎవరు ఫ్యాక్షనిస్టులు.. ఎవరు కనిపించకుండా పోయారు

2019 ఎన్నికల తర్వాత నువ్వు ఎమ్మెల్యేగా గెలిచి ఏమేరకు ప్రజలకు అందుబాటులో ఉన్నావో ఒక్కసారి వెనక్కు తిరిగి చూసుకోవాలని.. మాజీ మంత్రి పరిటాల సునీత, ప్రకాష్ రెడ్డికి చురకలంటించారు. నాటి నుంచి నేటి వరకు నేను నియోజకవర్గ ప్రజలతోనే ఉన్నానన్నారు. నా సోషియల్ మీడియా అకౌంట్స్ లో వెనక్కు వెళ్లి చూస్తే.. నేను ప్రజలకు అందుబాటులో ఉన్నానో లేదో తెలుస్తుందన్నారు. కరోనా సమయంలో నువ్వు, నీ సోదరులు ఎక్కడ దాక్కున్నారని నిలదీశారు. నువ్వు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రజల్ని కాదు కదా.. కనీసం నిన్ను గెలిపించిన నాయకులు కూడా కలిసే పరిస్థితి లేకుండా చేశావని.. అందుకే నీ ఓటమిని వారు డిసైడ్ చేశారన్నారు. నేను ప్రజలకు అందుబాటులో ఉన్నాను కాబట్టే.. నాకు ఓటు వేశారన్నారు. ఈ ఐదేళ్లలో నువ్వు ఎంత మందిపై దాడులు చేయించావ్.. మీ సోదరులు రివాల్వర్ తీసుకుని కిడ్నాప్ లు చేసిన సంఘటనలు ప్రజలు మర్చిపోలేదన్నారు. మీరు ఎంత రెచ్చగొట్టినా.. ఎన్ని దాడులు చేసినా మేము చట్టబద్ధంగా వెళ్తున్నాం కాబట్టే గ్రామాలు ప్రశాంతంగా ఉన్నాయన్నారు. మేము కూడా మీలానే దాడులు చేసి ఉంటే పరిస్థితి వేరేలా ఉండేదన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకుని టీడీపీ కార్యకర్తలు, నాయకులపై ఎంత మంది మీద అక్రమ కేసులు పెట్టించావో గుర్తు తెచ్చుకోవాలని సునీత హితవు పలికారు. ఓటమి భయంతో ప్రకాష్ రెడ్డి ఆయన అనుచరులతో ఏవేవో మాట్లాడిస్తున్నారని.. జూన్ 4 తర్వాత మీ ఆటలు సాగవని హెచ్చరించారు. ఎన్నికలు ఎంత ప్రశాంతంగా జరిగాయో.. కౌంటింగ్ కూడా అంతే ప్రశాంతంగా జరిగేలా ఎన్నికల అధికారులు, పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని సునీత విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రామగిరి మండల తెదేపా కన్వీనర్ కురుబ సుధాకర్, మాదాపురం శంకర్ పాల్గొన్నారు.

## రూ.20వేలు ఆర్థిక సాయం చేసిన అమిలినేని సురేంద్రబాబు



శెట్టూరు, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సూచన మేరకు శెట్టూరు మండలం ఐదుకల్లు గ్రామానికి చెందిన తిమ్మరాజు ఇటీవల కాలంలో బెంగళూరుకు బతుకు తెరువు వెళ్ళి చాలా రోజులైనా తిరిగి రాకపోవడంతో అతని భార్య చంద్రకళ భర్త గురించి ఎక్కువగా ఆలోచిస్తూ మొన్న గుండె పోటుతో చనిపోయింది. వారికి ఉన్న ముగ్గురు చిన్న పిల్లలు అనాథులుగా మిగిలిపోయారు అనే విషయం తెలుసుకొని ఆ పిల్లలకు తక్షణ సహాయం కింద రూ.20,000లు, శెట్టూరు మండల నాయకులు మరియు ఐదుకల్లు గ్రామ నాయకుల ద్వారా ఇవ్వడం జరిగింది. ఆ పిల్లలకు సురేంద్ర బాబు అన్నివేళలా అండగా ఉంటారాని, ఎటువంటి సహాయానికైన వెనకడుగు వేయమని, పిల్లల చదువుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామని మండల నాయకులు వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

## ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య



గుత్తి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తురుకపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ దేవి (45) శుక్రవారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. గ్రామానికి చెందిన ఆమె గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతుండేదని, ఆరోగ్యం బాగుకోసం అక్కడక్కడ ఆసుపత్రిలలో చికిత్స చెయించిన ఆరోగ్యం కుదటపడకపోవడంతో మనస్థాపానికి గురైన మహిళ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఈ సంఘటన ఒబలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తామన్నారు.

### ధూమపానం ముందస్తు
# మరణానికి ఆహ్వానం

### కొనకొండ్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ధూమపానం ప్రాణాంతకమని, ధూమపానంతో ఆరోగ్యపరంగా ఎన్నో అనర్థాలు చోటుచేసుకుంటాయని, ధూమపానం ముందస్తు మరణానికి ఆహ్వానమని వైద్య ఆరోగ్య సిబ్బంది తెలిపారు. నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం కొనకొండ్ల సామాజిక ఆరోగ్య కేంద్రం లో వైద్య ఆరోగ్య సిబ్బంది శుక్రవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బంది మాట్లాడుతూ ధూమపానం అలవాటు మంచిది కాదని, ఆరోగ్యపరంగా ధూమపానం ఎన్నో ఇబ్బందులకు కారణమవుతుందని చెప్పారు. ధూమపానం ఒక వ్యక్తి కి సంబంధించి 10 ఏళ్ల ఆయుష్షు తగ్గిస్తుంది అన్నారు. ఒక సిగరెట్టు తాగడం వలన వ్యక్తి జీవితంలో 11 నిమిషాలు కోల్పోతున్నట్లు బ్రిస్టల్ విశ్వవిద్యాలయం అధ్యయనాల్లో వెల్లడైనట్లు గుర్తు చేశారు. ఊపిరితిత్తులు, గుండె తో పాటు ఇతర ప్రధాన అవయవాలకు సంబంధించి దీర్ఘ కాలిక పరిస్థితులను అభివృద్ధి చేస్తున్నప్పుడు శరీరం క్రమంగా బలహీనపడటం దీనికి కారణంగా తెలిపారు. ధూమపానంతో చోటు చేసుకున్న అనారోగ్య సమస్యలు జీవిత నాణ్యతను తగ్గిస్తాయని, దీంతో అధునాతన వైద్య చికిత్స అవసరమవుతుందని, బాధితులు ముందస్తు మరణానికి ఆహ్వానం కొనితెచ్చుకున్నట్లే నని తెలిపారు. ప్రతి ఒక్కరూ పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగ శంకర్, ఏఎన్ఎం పద్మావతి, ఆరోగ్య కార్యకర్తలు బాబావలి, శ్రావణి, ఎం ఎల్ హెచ్ పి పి. లక్ష్మీకాంతమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



కొనకొండ్ల పిహెచ్సి ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

## ప్రత్యేక అలంకరణతో ముత్యాలమ్మవ్వ

### శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు



గార్లదిన్నె మేజర్ న్యూస్ :గుంతకల్ జి. కొట్టాల గ్రామంలోని ముత్యాలమ్మపేటలో కొలువుదీరిన ముత్యాలమ్మవ్వ అమ్మవారి ఆలయంలో శుక్రవారం అమ్మవారిని భక్తులు ప్రత్యేకంగా పూలతో సుందరంగా అలంకరించారు. ఆలయ పరిసరాలు కూడా పూలతో అలంకరించడం తో చూపరులను కనువిందు చేసింది. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానపూజారి ముత్యాల గంగరాజు స్వామి ఆధ్వర్యంలో ఉదయం నుంచి అమ్మవారికి మంగళ హారతి, నైవేద్యం తదితర పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులుఅమ్మవారిని దర్శించుకుని, పూజలు చేసిమొక్కుబడులు తీర్చుకున్నారు.ఆలయంలోపూజలు చేయాల్సిన భక్తులు ఆలయ ప్రధాన పూజారిగంగరాజు స్వామిని సంప్రదించవచ్చు.

## శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఉత్సవ విగ్రహంనకు వెండి అందించిన ఆర్కే బ్రదర్స్



కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఉత్సవ విగ్రహమునకు గాను కీ.శే సర్వశెట్టి రాధాకృష్ణయ్య శెట్టి జ్ఞాపకార్థము వీరి కుటుంబ సభ్యులు 'ఒక కేజీ నూటా పదహారు గ్రాములు వెండి' విరాళముగా శ్రీ కన్యకా పరమేశ్వరి వాసవి మాత దేవాలయ సభ్యులకు అందజేశారు. వీరి కుటుంబ సభ్యులు శ్రీమతి సర్వశెట్టి సరోజమ్మ మరియు వీరి కుమారులు ఎస్. జగదీష్ గుప్త, ఎస్. బదరి నారాయణ, ఎస్. సతీష్ గుప్త, ఆర్.కె. టెక్స్టైల్స్, ఆర్.కె. జనరల్ స్టోర్స్, ఆర్.కె. జువెలర్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

### వెంకటాద్రిపల్లి సమీపంలో
# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

### ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వెంకటాద్రి పల్లి గ్రామ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు వెంకటాద్రిపల్లి గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో బెలుగుప్ప గ్రామానికి చెందిన తిమ్మప్పకు కాళ్లు, చేతులు తీవ్రంగా దెబ్బలు తగలడం జరిగింది. అలాగే గుండ్లపల్లి గ్రామానికి చెందిన చాంద్ భాషా కంటికి, తలకు తీవ్రంగా గాయపడడంతో గాయపడిన వీరిద్దరినీ స్థానికులు 108 వాహనంలో కళ్యాణదుర్గం ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది.

## పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అన్నదానం...



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదానం చేశారు. ట్రస్ట్ సభ్యులు కూరాకుల ప్రభు ప్రసాద్ తండ్రి స్వాతంత్ర్య సమర యోధులు పెనుగొండ మాజీ సమితి ప్రెసిడెంట్ కూరాకుల రామచంద్రయ్య వర్ధంతి సందర్భంగా, వారి కుటుంబ సభ్యుల సహకారంతో అన్నసంతర్పణ కార్యక్రమం చేశామన్నారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. ఇవాళ దాదాపు 250 మందికి అన్నదాన చేయడము ఎంతో సంతోషంగా ఉంది. ఆసుపత్రి వద్ద సుదూర ప్రాంతాల నుంచి వచ్చినటువంటి వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లల ఆకలి తీర్చటానికి ఇలాంటి అన్న దాన కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సోదామణి, సుబ్రహ్మణ్యం, ఓబుళపతి, సుబ్బారావు, కుల్లాయప్ప, వెంకటేష్, రఫీ, నారాయణ రెడ్డి, ( నటరత్న కృష్ణ అభిమానులు)లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

### వివిధ పండ్ల అలంకరణలో
# శ్రీ నెట్టికంటి అంజన్న



గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలిసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయం నందు శుక్రవారం దక్షిణాది హనుమజ్జయంతి మహోత్సవంలో భాగంగా నాలుగవ రోజు వివిధ పండ్ల అలంకరణలో శ్రీ స్వామి వారిని ఆలంకరించడం జరిగింది. ఉదయం 7గంటలకు శ్రీ స్వామి వారి అష్టోత్తర శత కలశాభిషేకం (108 కలశములతో ) అనంతరం 8:30నిమిషాల నుండి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు అర్చన వేద, సుందరకాండ, మన్యుసూక్త పారాయణ హోమములు, శ్రీరామ, శ్రీ ఆంజనేయ మూల మంత్రానుష్టాన హోమములు, హారతి, మరియు సాయంత్రం 4:30 నిమిషాల నుండి రాత్రి 8:30 నిమిషాల వరకు శ్రీ స్వామి వారి ఉత్సవమూర్తికి మల్లెపూలతో లక్షార్చన కార్యక్రమం నిర్వహించబడింది. యాగశాల నందు సాయంకాల ఆరాధనలు, వేద, సుందరకాండ, మన్యుసూక్త, వేద పారాయణము హోమములు, శ్రీరామ ఆంజనేయ మూల మంత్ర అనుష్టానములు, హోమము, హారతి, వేద గోష్టి, తీర్థ ప్రసాద వితరణ. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి, ధర్మకర్తల మండల చైర్మన్ మరియు సభ్యులు, వేద పండితులు, అర్చకులు, దాతలు, భక్తులు పాల్గొన్నారు.



## పశు సంవర్ధక సహాయకులకు పోస్టుమార్టం గూర్చి క్షేత్రస్థాయి శిక్షణ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాలు మేరకుబెలుగుప్ప మండలానికి నూతనంగా నియమింపబడిన పశుసంవర్ధక సహాయకులకు బెలుగుప్ప మండల పశు వైద్య అధికారి డాక్టర్ ఏ రమేష్ పోస్ట్ మార్టం అనే అంశం మీద క్షేత్రస్థాయిలో శుక్రవారంశిక్షణను ఇవ్వటం జరిగింది. అంకంపల్లి గ్రామానికి చెందిన కురుబ భీమ లింగయ్యకు చెందిన గొర్రె అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇతను తన గొర్రెలకు పశు బీమా చేయించుకున్నాడు. శవ పరీక్షలో భాగంగా బెలుగుప్ప మండల పశు వైద్యాధికారి డాక్టర్ రమేష్ నూతనంగా ఎన్నికైన పశు సంవర్ధక సహాయకులను అంకంపల్లి క్షేత్రస్థాయికి తీసుకువెళ్లి, ఆ గొర్రెకు పోస్టుమార్టం నిర్వహించి గొర్రె శరీర భాగంలో ఉండే వివిధ అవయవాలు,వాటి విధులను గురించి, మరణించిన తర్వాత శవ పరీక్షను ఎలా చేయాలి ,వ్యాధి లక్షణాలను ఎలా గుర్తించాలి, అనే అంశం మీద క్షేత్రస్థాయి శిక్షణ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ పశువర్ధక సహాయకలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే సజ్జల రెచ్చగొట్టే వ్యాఖ్యలు

▸▸ మొదటి పేజీ తరువాయి

అధికారంలోకి వస్తున్న వాతావరణం పూర్తి స్థాయిలో నెలకుంద న్నారు. ఓటమిని తట్టు కోలేక సజ్జల రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. రూల్స్ పాటించని పార్టీ వైసీపీ అని ఆ పార్టీకి ఏమాత్రం సిద్ధాంతాలు ఉండవని తెలిపారు. సిద్ధాంతాలు క్రమశిక్ష ణకు మారుపేరు టిడిపి అని చట్టబ ద్ధంగా వెళ్దామని చట్టాన్ని గౌరవించా ల్సిన బాధ్యత మనం దరిపై ఉందన్నారు. టిడిపి శ్రేణులకు విజ్ఞప్తి చేస్తున్న ఎవరైనా అవాచనీయ సంఘట నలకు ప్రేరేపించిన సమయామనం పాటిం చాలన్నారు. ఎన్నికల్లో గెలవబోతున్నామని విజయాన్ని ప్రజల కోసం ఈ ప్రాంత అభి వృద్ధి కోసం వినియో గించే విధంగా ఆలో చన చేద్దాం అన్నారు.

## చీఫ్ ఎలక్షన్ ఏజెంట్స్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** విజయవాడలోని మంగళగిరి తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యాలయంలో జరిగిన అసెంబ్లీ చీఫ్ ఎలక్షన్ ఏజెంట్స్ కు జరిగిన సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శులు మరియు అనంతపురం శింగనమల చీఫ్ ఎలక్షన్ ఏజెంట్స్. ఆలం నరసనాయుడు , గాజుల అదెన్న, జేఎల్. మురళీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూన్ 4వ తేదీన జరగనున్న ఎన్నికల కౌంటింగ్ కు సంబంధించి దిశా నిర్దేశం చేశారు.

## కలేకుర్తి హనకనహాళ్ గ్రామాల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు

**కనేకల్, మేజర్ న్యూస్ :** ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా మండలంలోని సమాసాత్మక గ్రామాలు అయిన మండల పరిధిలోని కలేకుర్తి హనకనహాల్ గ్రామాల్లో పోలీసులు కార్డాన్ సెర్చ్ నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేశారు. కనేకల్, హీరేహాల్ ఎస్సైలు మరియు రాయదుర్గం టౌన్ మరియు రూరల్ సర్కిల్ సిబ్బందితో పాటు కనేకల్ మండలంలోని



సమస్యాత్మక గ్రామాలు అయిన హనకనహల్ మరియు కలేకుర్తిలలో కార్డాన్ సర్చ్ లో భాగంగా ఆ గ్రామంలోని రౌడీషీటర్లు, పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో ఆకస్మిక తనిఖీలు చేసి, సదరు గ్రామంలో ప్రధాన రహదారులు, కాలనీలలో కవాతు నిర్వహించారు. మరియు ఆ గ్రామ రౌడీ షీటర్ లను కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆయా గ్రామాల ప్రజలతో సమావేశం పెట్టి ఎటువంటి గొడవలు, అల్లర్ల జోలికెళ్లకుండా ప్రశాంతంగా మెలగాలని మరియు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించకుండా పోలీసుశాఖతో సహకరించాలని ప్రజలను పోలీసులు కోరారు.

## కౌంటింగు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు

▸▸ మొదటి పేజీ తరువాయి

కౌంటింగు కేంద్రం చుట్టూ 3 కిలో మీటర్ల పరిధిలో రెడ్ జోన్ గా ప్రకటించామని... ఈ ఉత్తర్వులు ప్రకారం ఎవరూ డ్రోన్లు ఎగుర వేయరాదు అన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద జరిగే దృశ్యాలను కమాండ్ కంట్రోల్ నుండి పోలీసు అధికారులు ఎప్పుడు మానిటరింగ్ చేస్తూ ఉంటారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనుమతి ఉన్న వారిని మాత్రమే కౌంటింగు కేంద్రాల్లోకి అనుమతిస్తాం...కౌంటింగ్ కేంద్రం వద్దకు వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసేలా ఆదేశాలిచ్చాం. కౌంటింగ్ కేంద్రాల వద్దకు ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు వారి ఏజెంట్లు మాత్రమే వచ్చేలా చర్యలు తీసుకోవాలి. కౌంటింగ్ కేంద్రానికి చుట్టుపక్కల ట్రాఫిక్ అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నాం. సమీప కాలనీలు, గ్రామాల వారు సహకరించి సూచిం చిన ట్రాఫిక్ డైవర్షన్ ల ద్వారా గమ్యం చేరుకోవాలని సూచించారు.

### కౌంటింగు రోజున జిల్లా అంతటా హై అలెర్ట్..

కౌంటింగ్ జరిగే జూన్ 4 వ తేదీన జిల్లా అంతటా హైఅలెర్ట్ ప్రకటించామని ఎస్పీ తెలిపారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. కౌంటింగు జరిగే జిల్లా కేంద్రంతో పాటు అన్ని మున్సిపల్ పట్టణాలు, మండల కేంద్రాల్లోని సమస్యాత్మక కాలనీలు, గ్రామాలలో ప్రత్యేక నిఘా వేశామన్నారు. రౌడీషీటర్లు, కిరాయి హంతకులు, ట్రబుల్ మాంగర్స్, హిస్టరీషీటర్ల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. సాధారణ ఎన్నికల కౌంటింగు దృష్ట్యా జిల్లా అంతటా 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఈ ఉత్తర్వులు ప్రకారం నలుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడరాదన్నారు. అమలులో ఉన్న 30 పోలీసు యాక్టు ప్రకారం పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి ర్యాలీలు నిర్వహించరాదని... విజయోత్సవ ర్యాలీలు చేపట్టరాదన్నారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం బాణసంచా నిల్వ ఉంచడం, క్రయ విక్రయాలు చేయడం, కాల్చడం నిషేధమన్నారు. గెలుపోటములు సహజమని... ఓడిన వారి పట్ల కవ్వింపు చర్యలకు పాల్పడటం, హేళన చేయడం, రెచ్చగొట్టడం చేయరాదన్నారు. కౌంటింగు కేంద్రాల వద్దకు అనుమతించబడిన వ్యక్తుల మాత్రమే వెళ్లాలి. కౌంటింగు కేంద్రమైన జెఎన్టీయు పరిసరాలలోని హోటళ్లు, దుకాణాలు మూసివేయాలి. కౌంటింగు తర్వాత కూడా అన్ని వర్గాల ప్రజలు సంయమనం కోల్పోకుండా శాంతియుతంగా మెలగాలని విజ్ఞప్తి చేశారు.

### పోలింగ్ అనంతరం జిల్లాలో పోలీసులు తీసుకున్న చర్యలు

సమస్యలు సృష్టించే అనుమానమున్న/ వీలున్న 5,978 మందిని



బైండోవర్లు చేయించాం. ఎన్నికల రోజు అల్లర్లు, ఘర్షణలు మరియు అంతకు మునుపు వారిపై ఉన్న పాత కేసులను పరిగణలోకి తీసుకుని 332 రౌడీషీట్లు ఓపెన్ చేశాం. చట్టవ్యతిరేక శక్తులను హెచ్చరిస్తూ... ప్రజలకు భరోసానిస్తూ సమస్యాత్మక గ్రామాలు కాలనీలలో 216 ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించామని, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా... ముందస్తు చర్యలులో భాగంగా రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు, పాత కేసుల్లో నిందితుల ఇళ్లు, పరిసరాలలో 105 కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించామన్నారు.

ప్రజలు కౌంటింగు ప్రక్రియకు సహకరించాలని... ప్రశాంతంగా జీవించాలని సూచించడంలో 934 గ్రామాలను సందర్శించమ న్నారు. పోలింగు అనంతరం తలెత్తిన ఘర్షణలు, హింసాత్మక ఘటనల్లో పాల్గొన్న వారిని అరెస్టు చేసిన సంఖ్య 292. కౌంటింగు వేళ సత్ప్రవర్తనతో జీవించాలని... ప్రశాంతంగా మెలగాలని సూచిస్తూ 1621 మంది రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్ , హిస్టరీ షీటర్ల కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. తాడిపత్రి, రాప్తాడు, అనంతపురం రూరల్, అనంతపురం సబ్ డివిజన్ల పరిధిల్లోని సమస్యాత్మక గ్రామాలు/ కాలనీలలో అల్లర్లు, ఘర్షణలు జరుగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలులో భాగంగా తాజా పరిస్థితులు తెలుసుకుని సమస్యలను మొగ్గ దశలోనే తుంచి వేయడానికి డ్రోన్ కెమేరాలతో నిఘా వేశాం. సమస్యాత్మక గ్రామాలు, కాలనీలలో పటిష్ట నిఘా కోసం నూతనంగా 250 సి.సి కెమేరాలు ఏర్పాటు చేశాం. వీటితో పాటు జిల్లా కేంద్రం మరియు ఇతర పట్టణాలలో 425 కెమేరాలు పని చేస్తున్నాయి. కౌంటింగ్ వేళ అపరిచితులు, అనుమానితులు లాడ్జిల్లో బస చేయకుండా... పందేలు కాయకుండా లాడ్జిల్లో తనిఖీలు ముమ్మరం చేశాం. మద్యం సేవించి గొడవలకు కారణమయ్యే అవకాశమున్న హోటళ్లలో కూడా క్షుణ్ణంగా చెకింగులు జరుగుతున్నాయి. జిల్లా అంతటా కౌంటింగు ముగిసే వరకు 144 సెక్షన్ ఉత్తర్వులను గట్టిగా అమలు చేస్తాం. నలుగురి కంటే ఎక్కువ ప్రజలు గుమిగూడకూడదు. ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.



## మధ్యాహ్న భోజన పథకంపై ఒకరోజు శిక్షణ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన పథక ఏజెన్సీలు మరియు హెల్పర్లకు మండల స్థాయిలో స్థానిక కేజీబీవీ పాఠశాల నందు ఒకరోజు శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల విద్యాధికారులు మల్లారెడ్డి, హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన సరస్వతి మరియు మండల విద్యాశాఖ సిబ్బంది మధ్యాహ్న భోజన పథక ఏజెన్సీలకు మరియు హెల్పర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ అనంతరం వీరికి మెనూ ప్రకారం వంటల పోటీలు నిర్వహించారు అందులో భాగంగా వంటల పోటీలలో గెలపొందిన వారికి బహుమతులు కూడా అందించడం జరిగింది. మొదటి బహుమతి ఎంపీపీ ఎస్ దుద్దేకుంట, ద్వితీయ బహుమతి ఎంపీయూపీ పాఠశాల హనిమిరెడిపల్లి, తృతీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ స్కూల్ గుండ్లపల్లి గెలపొందిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సిబ్బంది శంకర్ నారాయణ, కృష్ణవేణి, నరసింహులు, చిరంజీవి, బాలకృష్ణ మధ్యాహ్న భోజన ఏజెన్సీ సభ్యులు హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో వీఆర్ఏ మృతి

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శీర్పి గ్రామంలో వీఆర్ఏగా పనిచేస్తున్న టీ. మహేష్(35) అనారోగ్య కారణంగా శుక్రవారం మృతి చెందాడు. మూడు రోజుల కిందట అనారోగ్యంతో బెంగళూరు హాస్పిటల్లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడని బంధువులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది డిప్యూటీ తహసిల్దార్ హుస్సేన్ పీరా, ఆర్ఐ నాగేష్ బాబు, విఆర్వోలు, వీఆర్ఏలు మృత్యునికి నివాళులర్పించి మట్టి ఖర్చులకోసం రెవెన్యూ సిబ్బంది 25 వేల నగదును మృతుని కుటుంబానికి అందజేశారు మృతునికి భార్య తేజ, కూతురు చర్విశ్రీ కుమారుడు రోహిత్ ఉన్నారు.

**CHANGE OF NAME**

I, KADIRI MOHAMMED KHALID S/o KADIRI AMEER SAHIB, R/o Door No. 9- 88-3, NANADARGA STRET, KADIRI Town, Kadiri Mandal, Sri Satya Sai District, A.P. herewith declare that I am changed my name as KHADRI MOHAMMED KHALID S/O KHADRI AMEER SAHIB, as per my Aadhar Card No. 3622 3038 3276 and also as per my Educational Certificates. Please concern my name as **KHADRI MOHAMMED KHALID S/o KHADRI AMEER SAHIB** (New Name) from KADIRI MOHAMMED KHALID S/O KADIRI AMEER SAHIB (Old Name). Henceforth, I am being called as "**KHADRI MOHAMMED KHALID S/O KHADRI AMEER SAHIB**" for all purposes.



## ముగిసిన పెన్నహోబిలం బ్రహ్మోత్సవాలు..

▸▸ మొదటి పేజీ తరువాయి

బాలాజీ చార్యులు స్వామివారి మూలవిరాట్ కు మహాభిషేకం, సుగంధ పుష్పాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. ప్రతి ఏడాది ధ్వజ అవరోహణం తదుపరి మరుసటి రోజు స్వామివారి ఉత్సవమూర్తులను యధావిధిగా ఆమిద్యాల కు తీసుకెళ్ళుట ఇక్కడ కొనసాగే ఆనవాయితీ. ఇందులో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత స్వామి వారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పల్లకీ పై కొలువు దీర్చారు. ప్రత్యేక పూజలు నిర్వహించి భాజా భజంత్రీల నడుమ అర్చకులు గుండురావు, ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులను ఆమిద్యాల కు చేర్చి గ్రామంలోని ఉట్లమాను ఆంజనేయ స్వామి ఆలయంలో విడది చేశారు. తదనంతరం సాయంత్రం సతీ సమేత శ్రీవారి ఉత్సవ మూర్తులను ప్రధాన రహదారి మీదుగా పెన్నోబులేసుని ఆలయం వరకు గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవమూర్తులకు స్వాగతం పలికి స్వామి ఆశీర్వచనం అందుకున్నారు. ఉత్సవముత్తులను పెన్నోబులేసుని ఆలయానికి చేర్చి యధా స్థానంలో కొలువు దీర్చారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర, గ్రామ పెద్దలు చెన్నన్న గౌడ్, ముష్టూర్ ఎర్రి స్వామి, అర్జున్, కోనాపురం హనుమంతు, ఎర్రి స్వామి, పెద్ద ఎత్తున భక్తజనం పాల్గొన్నారు.



## లక్ష్మి " డీల్" ఢమాల్ !!

▸▸ మొదటి పేజీ తరువాయి

భావిస్తున్నాడు. ఆ ప్రజాప్రతినిధికి ఈయన చేసినంత లబ్ధి ఏ పంచాయతీ అధికారి చేయలేదన్నట్లుగా తన పరిధిలో విచ్చలవిడిగా అనధికారిక వెంచర్లను ప్రోత్సహిస్తూ రూ. కోట్లను ఆ నేతకు మోసుకెళ్తున్నాడని సమాచారం. అందులో భాగంగానే మరో కొత్త కోణం వెలుగులోకి ఇలా వచ్చింది...

### లక్ష్మీ డీల్ ఢమాల్!! ఏందిదీ అనుకుంటున్నారా?

అవునండి పాఠకులారా మే 28న "నేటి దినపత్రిక సూర్య" ప్రముఖంగా జిల్లా ఎడిషన్ మొదటి పేజీలో "భో మేశారు" అంటూ అనంతపురం రూరల్, కక్కలపల్లి కాలనీ పంచాయితీ సర్వే నెంబర్ 14 లో అనధికారిక వెంచర్ మాటున పంపకాలపై కథనాన్ని ప్రచురిం చింది. అందుకు ఉన్నతాధికారులైన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా పంచాయతీ అధికారికి విచారించి చర్యలు తీసుకునే విషయంపై ఆదేశాలు జారీ అయినట్లు సమాచారం. అందులో భాగంగానే పంచాయతీ అధికారి, స్థానిక కక్కలపల్లి కాలనీ పంచాయతీ కార్యదర్శికి సత్వర చర్యలు విషయంపై ఆదేశాలు జారీ చేశారని తెలిసింది. అయితే ఆ సారు అనధికారిక వెంచర్లో కొత్త డీల్ కు శ్రీకారం చుట్టారని సమాచారం. కేవలం మూడు రోజుల గడువు పెట్టి రూ. రెండు కోట్లు ఇవ్వాల్సిందే అన్నట్లుగా, లేనిపక్షంలో నాలుగవ తేదీన ఆ వెంచర్ చుట్టూ ఉన్న కాంపౌండ్ వాల్ ను తొలగించే ముహూర్తం ఖరారు చేసి సరికొత్త కౌంట్‌డౌన్ కు శ్రీకారం చుట్టారని సమాచారం. ఈ డీల్లో భాగంగానే ఓ రెండు రోజుల కిందట ఆ అనధికారిక వెంచర్ గేటుకు ఓ చిన్నపాటి హెచ్చరిక ఫ్లెక్సీనీ ఓ నిమిషం పాటు వేసి ఫోటో తీసుకొని తొలగించి కార్యాలయనికి తీసుకెళ్లినట్లు తెలిసింది. తద్వారా ఓరకంగా ఆ రియల్ వ్యాపారులను భయానికి గురి చేసి వారి నుండి ఎలాగైనా అనుకున్న ఆ మొత్తం లాగేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం.

అయితే రియల్ వ్యాపారులు సైతం తమదైన రీతిలో చాప కింద నీరులా ఈనెల 4న కౌంటింగ్ తర్వాత ఎవరైతే అధికారంలోకి వస్తారో వారికి తాము ఆశించిన మొత్తాన్ని ఇస్తామని, ముందుగానే ఇస్తే ఒకవేళ ఆ నేత అధికారంలోకి రాకపోతే వచ్చేవారికి మళ్ళీ ఇవ్వాలి కదా అన్నట్లుగా వారు భావిస్తున్నారని సమాచారం. ఏది ఏమైనా ప్రభుత్వానికి పన్ను రూపేణా వెంచర్ మాటున రావాల్సిన మొత్తాన్ని వాటాలు వేసుకొని మరి మింగేస్తున్నా ఉన్నతాధికారులు ఏమి చేయలేక కళ్ళు అప్పగించి చూస్తూ ఉండడం చూస్తే ఎన్నో అనుమానాలు కలగకమానడం లేదు. ఇప్పటికైనా ఉన్నత జిల్లా ఐఏఎస్ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారి స్పందించి ఈ వెంచర్ ద్వారా ప్రభుత్వానికి ఏమేమి రావాలో వాటన్నిటిని రాబట్టాలని స్థానిక కక్కలపల్లి కాలనీ పంచాయతీ ప్రజలు కోరుకుంటున్నారు.



## అధ్వానంగా అనంత పారిశుద్ధ్యం

### నిర్వహణ లోపాన్ని అధిగమించలేకపోతున్న నగర పాలక సంస్థ

- పొలిటికల్ ప్రకటనలకే పరిమితం అవుతున్న నగర మేయర్ వసీం
- నిల్వ ఉన్న చెత్తకుప్పలకు నిప్పు పెడుతున్న ఆకతాయిలు
- విష వాయువుల గుప్పెట్లో అనంత ప్రజలు
- చెత్త పన్ను వసూలుపై ఉన్న శ్రద్ధ.. పారిశుద్ధ్య నిర్వహణపై లేకపాయే..

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతలో పారిశుధ్యం అధ్వానంగా మారింది. ఏ కాలనీ చూసినా.. ఖాళీ స్థలం చూసినా.. పేరుకుపోయిన చెత్తకుప్పలే దర్శనమిస్తున్నాయి. ఎప్పటికప్పుడు చెత్తను శుభ్రం చేయాల్సిన నగరపాలక సంస్థ కార్మికులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం.. వారితో సక్రమంగా పనులు చేయించాల్సిన నగరపాలక సంస్థ



నిర్వహణ లోపాన్ని అధిగమించలేకపోవడం అనంత ప్రజల పాలిట శాపంగా మారింది. నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బందిని గాడిలో పెట్టాల్సిన నగరపాలక సంస్థ మేయర్ వసీం కేవలం పొలిటికల్ ప్రకటనలకే పరిమితం కావడం తో అనంతనగరం అపరిశుభ్రతకు ఆనవాలుగా మారింది. నగరంలోని 50 డివిజన్ల పరిధిలో ఉన్న కాలనీలలో చెత్త ఎక్కడికక్కడ పేరుకు పోతుండడం.. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చెత్త కుళ్ళిపోయి దోమలు ఈగలు వ్యాప్తి చెందడం వల్ల విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ప్రజారోగ్యం పడకేస్తున్నా ఏమీ పట్టని నగరపాలక సంస్థ అధికారులు మొద్దు నిద్ర పోతుంటే.. వారిపై అజమాయిషి చేయాల్సిన నగరపాలక సంస్థ మేయర్ కేవలం రాజకీయాలకే పరిమితం కావడం వెరసి అనంత నగరం నరకానికి నకలుగా మారింది. ఎక్కడికక్కడ నిల్వ ఉన్న చెత్త కుప్పలకు కొందరు ఆకతాయిలు నిప్పు పెడుతుండడంతో అనంత నగరంలో విషవాయువులు ఎగసిపడుతున్నాయి. చెత్త పై పన్ను వేయడమే కాదు.. వాటి నిర్వహణ విషయంలో కూడా చిత్తశుద్ధితో ఉండాలన్న ఎరుకతో నగర పాలక సంస్థ అధికారులు సిబ్బంది పారిశుద్ధ నిర్వహణ పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలని అనంత నగర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఉలిక్కిపడ్డ వైద్యులు!!

▸▸ మొదటి పేజీ తరువాయి



నిర్మాణాలు అది కూడా ప్రభుత్వ నియమ, నిబంధనలకు విరుద్ధంగా, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే లక్ష్యంగా సాగుతున్నాయి, కొనసాగుతూనే ఉన్నాయి. అయితే ఎవరూ ఊహించని విధంగా "నేటి దినపత్రిక సూర్య" మేజర్ న్యూస్ గుప్పట్లోకి నల్లధనం వైద్య వీరుల చిట్టా వెళ్తుందని ఎవరు ఊహించలేదు. ఒక్క కథనం దెబ్బకే అనంతపురం జిల్లా, అర్బన్ పరిధిలోని పలువురు ప్రముఖ వైద్యులు సైతం ఉలిక్కిపడ్డారని తెలిసింది. ఒకరికి తెలియకుండా మరొకరు వైద్యులు నల్లధనాన్ని ఆ టౌన్ షిప్ లో పెట్టారు. ఈ కథనం దెబ్బకు ఎవరెవరు అందులో ఉన్నారు అని తెలుసుకునే పనిలో నిమగ్నమైనట్లు తెలిసింది. అందులో నీది ఏమైనా ఉందా... నాకు తెలిసి ఆ ప్రముఖ వైద్యుడిది ఉండొచ్చు ... వారిది ఉండొచ్చు వీరిది ఉండొచ్చు. ఆ వైద్యుల కన్నా పెద్దయిన ఆ వైద్యాధికారిది ఉండొచ్చు అంటూ ఎటు చూసినా చర్చ చర్చోప చర్చలు ప్రారంభించారు. ఆ టౌన్ షిప్ లో పెట్టిన ప్రభుత్వానికి లెక్క చూపని నల్లధనం బయటపడితే తమ పరిస్థితి ఏంటని పలువురు వైద్యులు మథన పడుతుంటే ఏం భయం లేదని తాను అందర్నీ చూసుకుంటానని మరోవైపు బెంగళూరుకు చెందిన ఓ ప్రముఖ మొబైల్ ఫోన్ అధినేత, ఆ టౌన్ షిప్ వ్యవస్థాపక ముఖ్య సూత్రధారి వైద్యులకు అభయం కూడా ఇస్తున్నారని తెలిసింది. ఈ వెంచర్ ప్రారంభంలోని అప్పటి ఐఏఎస్ లకే మంచి తేనేటి విందుతో మెప్పించామని, ఇక ఐటి, జి ఎస్ టి, ఏసీబీ, విజిలెన్స్ శాఖల అధికారులు తమ ఖాతాలో పరిగణలోకి కూడా రారన్న ప్రేలారోపణ అహంతో విర్రవీగిపోతున్నాడని తెలిసింది. ఇది ఇలా ఉంటే...

### ఓ మాజీ ప్రజా ప్రతినిధి కుటుంబానికి రూ.10 కోట్ల ముడుపులు!!

ఈ టౌన్షిప్ ద్వారా భారీగా రూ. 10 కోట్ల వరకు ఓ మాజీ ప్రజా ప్రతినిధికి, ఆయన కుటుంబానికి చూసి చూడనట్లు ఉండేందుకు ముడుపుల రుపేణా అందించారని సమాచారం. అయితే ఆ ప్రజా ప్రతినిధి మళ్లీ గెలిస్తే సమస్య లేదు.. ఒకవేళ ఓడితేనే మళ్లీ కథ మొదటికి వస్తుందన్న ఆలోచనలో అందులో నల్లధనం పెట్టిన వైద్యులు మథన పడుతున్నారు. ఇదే కాదు సుమీ గెలవడమే తరువాయి వేటకు మేము సిద్ధం అన్నట్లుగా పసుపు నేతలు సమాయత్తమవుతున్నారని సమాచారం. అదే జరిగితే ఆయా నియోజకవర్గ ప్రాంతాల్లోని అనధికారిక వెంచర్ల మాటున భూ వ్యాపారం చేసిన రియల్ వ్యాపారులకు రోజులు దగ్గరపడ్డాయి అన్నట్లుగానే కనిపిస్తుంది. మరి నాలుగు తర్వాత విజయం సాధించిన ఆ నేతలు నిర్మోహమాటంగా వారు నమ్ముకున్న ప్రభుత్వ ఖజానాను ఆదాయంతో నింపుతారా? తాము అంతే అన్నట్లుగా వ్యక్తిగత లాభం చూసుకుంటారా? అన్నది తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా ఈనెల 4వ తేదీన వెలువడే ఫలితాలపై రియల్ వ్యాపారులు డబ్బు సంచులతో ఆ నేతలను ప్రసన్నం చేసుకునేందుకు కాసుక కూర్చున్నారని 'మేజర్ న్యూస్ ' కు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆ వెంచర్లు ఏంటి .. ఎక్కడెక్కడ ఏ ఏ టౌన్షిప్ వెంచర్లు వ్యాపారులు ఏ స్థాయిలో మొత్తాలు సిద్ధం చేసుకున్నారు, వారంతా ఏ ఏ ప్రాంతాల వారు అన్నది 'మేజర్ న్యూస్' మరో కథనంతో పాఠకులకు వివరించే ప్రయత్నం చేద్దాం.

## పదవీ విరమణ పొందిన డిప్యూటీ తహశీల్దార్‌కు సన్మానం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కలెక్టరేట్లో డిప్యూటీ తహశీల్దార్ గా పనిచేస్తున్న నాగభూషణం పదవి విరమణ సన్మాన సభ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సభకు పుట్లూరు మండల వైసిపి యువ నాయకులు చింతకాయల మహేష్ హాజరై డిప్యూటీ తాసిల్దార్ నాగభూషణం దంపతులను శాలవా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చింతకాయల మహేష్ మాట్లాడుతూ డిప్యూటీ తాసిల్దార్ నాగభూషణం అందించిన సేవలను కొనియాడారు. పదవి విరమణ అనంతరం మిగిలిన జీవితం ప్రశాంతంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు.

## హరికృష్ణ మృతి పట్ల ఆలూరు విచారం



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :**ఆకస్మికంగా మరణించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త హరికృష్ణ మృతి పట్ల వైఎస్ఆర్సిపి మండల ఇంచార్జ్ ఆలూరు రమణారెడ్డి విచారం వ్యక్తం చేశారు. బౌతిక కాయాన్ని పరామర్శించిన, పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసి కొండన్న, జేసీస్ కన్వీనర్ బైపురెడ్డి, సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, చికెన్ నారాయణస్వామి,భూసి పురుషోత్తం,శ్రీనివాసరెడ్డి, రంగా తదితరులు పాల్గొన్నారు.



## విధి నిర్వహణలో వెంకటచలపతి సేవలు మరువలేనివి

### – పదవీ విరమణ సభలో అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : విధి నిర్వహణలో అనంతపురము ఎంపీడీవో కార్యాలయం ఏవో వెంకటచలపతి అందించిన సేవలు మరువలేనివని అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు కొనియాడారు. ఏవో వెంకటచలపతి పదవీ వీరమణ సభ శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పుల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు వివిధ మండలాల ఎంపీడీవోలు, ఈవోఆర్డీటిలు, పంచాయతీ కార్యదర్శులు, రూరల్ మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. తొలుత అధికారులు, ఉద్యోగులు వెంకటచలపతి కలసి పనిచేసిన రోజులను పంచుకున్నారు. 30 ఏళ్ల క్రితం పంచాయతీరాజ్ శాఖలో ఉద్యోగిగా చేరిన వెంకట చలపతి జిల్లాలోని వివిధ మండలాల్లో పనిచేస్తూ తన విధులను సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి ఉద్యోగుల వరకు అందరిని సమన్వయం చేసుకుని, 30 ఏళ్ల ఉద్యోగ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ముందుకు సాగారని కొనియాడారు. ఉద్యోగ అనంతరం వెంకటచలపతి శేషజీవితం కూడా ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు సాల్మన్, బాబాపక్రుద్దీన్, అలివేలమ్మ, ఎంపీపీ వరలక్ష్మి, వైస్ ఎంపీపీ క్రిష్ణారెడ్డి, ఈవోఆర్డీవోలు దామోదర్‌రెడ్డి, వెంకటనాయుడు, వైసీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కలిసిన ఏపీ హంస నేతలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : "ఏపీ హంస"ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ )ఉమ్మడి జిల్లా కన్వీనర్లుగా కోకిల చాముండేశ్వరి ఎస్. ఎండి. షఫీ.ని రాష్ట్ర అధ్యక్షులు అరవ పాల్ ు మే 26 న లిటిల్ ఫ్లవర్ స్కూల్ నందు జరిగిన సర్వసభ్య సమావేశంలో నియమించారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ వెంకటేశ్వరరావు గౌరవపూర్వకంగా కలిసి అసోసియేషన్ యొక్క నిర్మాణాత్మకమైన పనులు ఉమ్మడి జిల్లాలలో వున్న తాలుకాలు, సిటీ బాడీలు జిల్లా బాడీ పటిస్టాత్మకంగాఏర్పరచడంలో కన్వీనర్ల యొక్క బాధ్యతలు తెలిపి ఉద్యోగుల యొక్క సమస్యలను ఆఫీసర్లదృష్టికి తీసుకొని వచ్చి వాటిని సమర్థవంతంగా పరిష్కరించడం కొరకు ,మెడికల్ డిపార్ట్మెంట్లో ఉన్న రెగ్యులర్ ఎంప్లాయిస్ అన్ని క్యాడర్ల ( డాక్టర్స్) అసోసియేషన్ నందు సభ్యత్వ నమోదు చేసుకొని అసోసియేషన్ మెంబర్లుగా ఉండడానికి అందరూ అర్హులే అని వివరంగా తెలపడం అయినది కార్యక్రమం నందు. ఎల్లప్ప . లక్ష్మి హెమ్మ భక్తర్ అలీ ఖాన్ మహేంద్రబాబు సుదర్శన్ రెడ్డి ఆయుష్ అలివేలు మంగమ్మ ,ఉమాదేవి, తిప్పెరుద్రమ్మ రాఘవేంద్ర, .రమేషబాబు, పాల్గొన్నారు

## మోటార్‌కు మరమ్మతు చేయించిన సర్పంచ్

నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మేజర్ పంచాయతీ పరిధి లోని బాసంవారి పల్లి వంకలో ఉన్న విద్యుత్ మోటర్ కాలిపోవడం జరిగింది. వెంటనే స్పందించిన సర్పంచ్ రమావత్ భారతి చాంప్లా నాయక్ విద్యుత్ మోటారుకు మరమ్మతులు చేయించి ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించారు. పంచాయతీ వ్యాప్తంగా ఎక్కడైనా విద్యుత్ మోటార్లు కాలిపోయిన ఏవైనా సమస్యలు నెలకొన్న సర్పంచ్ వెంటనే స్పందిస్తూ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపడుతు న్నారు. సర్పంచ్ స్పందిస్తున్న కృషిని నల్లమాడ మేజర్ పంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవము సందర్భముగా మానసిక వైద్య విభాగం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సూపరింటెండెంట్ డాక్టర్ వేంకటేశ్వర రావు పాల్గొన్నారు, పొగాకు వాడకం వలన కలిగే అనారోగ్య లక్షణాల గురించి వివరించారు. పొగాకు వాడకం చాల చిన్న వయసులోనే ప్రారంభిస్తున్నారు. ఈ కాలంలో, దాని వలన చిన్న వయసులోనే గొంతు క్యాన్సర్ లు , జీర్ణకోశ క్యాన్సర్లు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని, పొగాకు వలన శ్వాస సంబంధమైన ప్రాణాపాయ వ్యాధులు, గుండే కి సంబదించిన బ్లడ్ ప్రెషర్ (బిపి), హార్ట్ ఎటాక్ వంటి వ్యాధులు కలుగుతున్నాయ్ అని తెలియచేసారు. సూపరింటెండెంట్ గారు మాట్లాడుతూ పొగాకు మానేసే వారికి హాస్పటల్ నందు నికోటిన్ రెప్లేస్మెంట్ ద్వారా వారికి పొగాకు వాడకం తగ్గించవచ్చు అని వివరించారు. ఆర్ఎంఓ పద్మజ మాట్లాడుతూ పొగాకు పై అవగాహన ఎంత అవసరమో తెలియ చేసారు. ఇలాంటి ప్రోగ్రామ్‌ల ద్వారా మానసిక వైద్య విభాగం అవగాహన కలిగించి సమాజంలో పొగాకు వాడటం ని తగ్గించుటకు ప్రయత్నించాలి అని కోరారు. ఆర్ఎంఓ హేమలత మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వినియోగం ఈ కాలంలో చాల ఎక్కువగా ఉందని, ఆ వినియోగం నీ తగ్గించుటకు ఇలాంటి కార్యక్రమాలు చాల ముఖ్యం అని తెలియచేసారు. ముఖ్యంగా యువకులలో దీని వాడకం వలన సంతానోత్పత్తికి సంబంధించిన ఇబ్బందులు ఎదురవుతాయి అని, దాని వల్లే ఈ కాలంలో చాల జంటలు పిల్లలు లేక ఇబ్బంది పడుతున్నారు వివరించారు. మానసిక వైద్య విభాగ అధిపతి వైద్యానాథ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం, డి అడ్డిక్షన్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహింస్తున్నమని , పొగాకు వాడకం తగ్గించుటకు ప్రయత్నించే గారు ఈ డి అడ్డిక్షన్ సెంటర్ నందు సంప్రదించి, తగు సహాయం పొందగలరని తెలియచేశారు..డాక్టర్ వరదరాజులు అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతు పొగాకు వాడకాన్ని నియంత్రించుటకు – ముఖ్యంగా పొగ తాగె వ్యక్తులకి దూరంగా ఉండాలి , అలా పొగ తాగాలి అనిపించినప్పుడు చిరు తిండ్లు తినడం మంచిదని అప్పుడు ఆ కోరిక తగ్గుతుంది అని వివరించారు. చివరగా ప్రతిజ్ఞ చేయించారు ఇలా :– నేను పొగాకు వాడను, నేను నా కుటుంబ సభ్యులనీ , స్నేహితలని , పరిచయస్తులని పొగాకు వాడకం నీ తగించటకు ప్రోత్సహిస్తాననీ ప్రమాణం చేయుచున్నాను. అని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్మంలో మానసిక వైధ్యులు డా. శారద, డా.అనిల్ కుమార్, డా. రవి కుమార్ , డా. వరదరాజులు, డా. శశాంక పాల్గొన్నారు.

# ధూమపానం వలన అనేక అనారోగ్య సమస్యలు ఉత్పన్నం

### – ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.మాధవి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధూమ పానం వలన అనేక అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని, దీంతో ప్రాణాలు కూడా పోగొట్టుకునే అవకాశాలు కూడా ఉంటాయని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. మాధవి తెలిపారు. ఈ సందర్భంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రజలకు పలు విషయాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రజలు యువత, ధూమపానం జోలికి పోకుండా ఉండాలని, తమ ప్రాణాలను నిలబెట్టుకోవాలని వారు తెలిపారు. ధూమపానముతో అనేక అనారోగ్య సమస్యలు ఉత్పన్నమైతాయని, దీంతో కుటుంబంలో అనేక ఇక్కట్లు కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ధూమపానం వల్ల ఆసుపత్రి పాలై ఆర్థికంగా మానసికంగా నష్టపోవడం జరుగుతుందని, కుటుంబానికి కూడా నష్టం వాటిల్లుతుందని తెలిపారు. పొగాకు సంబంధిత అలవాట్లు కారణంగా ఏటా ప్రపంచవ్యాప్తంగా 80 లక్షల మంది మృతి చెందుతున్నారన్న విషయం ఆరోగ్య సంస్థ నివేదికలో తెలిపిందని తెలిపారు. సిగరెట్లు, బీడీలు తాగేవారు క్రమేనా పూర్తి అనారోగ్యానికి గురి అవుతారని తెలిపారు. నియంత్రణ చర్యలు కూడా చేపడితే బాగుంటుందని, దీనివల్ల కుటుంబ జీవన పరిస్థితులు మెరుగుపడతాయని తెలిపారు. ముఖ్యంగా యువత బీడీ, సిగరెట్లు, ధూమ పానం తాగడం ఒక ఫ్యాషన్ గా మారిందని, ఇది చాలా బాధాక రమని తల్లిదండ్రు లే కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, లేనియెడల పిల్లల భవిష్య త్తు అంధకారమవుతుందని తెలిపారు. పొగాకు వ్యతిరేక దినోత్సవం రోజున వాటిని పూర్తిగా నిషేధించాల్సిన అవసరం నేటి యువతపై ఉందని తెలిపారు. పొగాకు, బీడీ, సిగరెట్ వాడకం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదాలు అధికంగా ఉన్నాయని తెలిపారు. ప్రజల యొక్క ఆరోగ్యాన్ని పొగాకు గుల్ల చేస్తోందని, దీని మూలంగా పెద్ద సంఖ్యలో ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలి పారు. ప్రపంచంలో ప్రతి వంద అర్ధాంతర మరణాలలో పదింటికి పొగాకు వాడకమే కారణమని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపిం దని తెలిపారు. ఈ పొగాకు వినియోగం వల్ల సుమారు 25 రకాలకు పైగా క్యాన్సర్లు వచ్చి ప్రాణాలను హరిస్తున్నాయని వైద్య నిపుణులు కూడా హెచ్చరించడానికి వారు గుర్తు చేశారు. గుండె ఊపిరితిత్తుల పనితీరును ధూమపానం బాగా దెబ్బతీస్తుందని రక్తపోటును కూడా పెంచుతుందని తెలి పారు. కొంతకాలంగా నోరు, గొంతు, అన్నవాహిక క్యాన్సర్లు ప్రబలుతున్నాయని తెలిపారు. పొగాకు ప్రాణాంతకం అని ప్రభుత్వాలు స్వచ్ఛంద సేవా సంస్థలు ఎంత ప్రచారం చేసినా మార్పు రావకపోవడం బాధాకరమని తెలిపారు. పేదలు, సరియైన అక్షర జ్ఞానం లేనివారే ఎక్కడికక్కడ విచ్చలవిడిగా లభించే పొగాకు ఉత్పత్తులను వాడుతున్నారని తెలిపారు. అంతేకాకుండా సరైన వైద్య సదుపాయాలకు నోచుకోలేక చాలామంది ఇళ్ళకే పరిమిత కావడం కు కారణం వారికి అవగాహన లేకపోవడమేనని ఏళ్ల వయసులో ప్రతి ఎనిమిది మందిలో ఒకరు సిగరెట్టు, హు, ఖైని, జర్దా వంటి వాటికి అలవాటు పడటం జరుగుతోందని తెలిపారు. ప్రతి వ్యక్తి పొగాకు దూరం కావాలంటే దానివల్ల తలెత్తే దుష్పరిమానా లపై విస్తృతంగా అవగాహన చేసుకోవాల్సిన అవసరము, బాధ్యత ఉందని తెలిపారు.

## పదవీ విరమణ పొందిన సూర్యుడు దంపతులను సత్కరించిన ఉద్యోగులు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే మంచి గుర్తింపు లభిస్తుందని ధర్మవరం ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం ఆర్టీసీ డ్రైవర్‌గా వీ సూర్యుడు పదవీ విమరణ పొందారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో నందు పదవి విమరణ ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఉద్యోగులు ఆత్మీయులురులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీ విమర్శ పొందిన సూర్యుడు మాట్లాడుతూ 36 ఏళ్ల పాటు ఆర్టీసీలో డ్రైవర్ గా సేవల్ను అందించిన నాతోటి ఉద్యోగులు అందించిన తోడ్పాటు ఉన్నత అధికారులు సలహాల మేరకు విజయవంతంగా సర్వీసును పూర్తి చేయడం ఎంతో అనందాన్ని ఇచ్చిందని ఏందిరా ఇదిఏందిరా ఇది భాగ్య భావోద్వేగంతో చెప్పారు. అనంతరం డిపో మేనేజర్ సత్యనారాయణ రావు మాట్లాడుతూ మన డిపో డ్రైవర్ సూర్యుడు ఎంతో నిబద్ధతతో ప్రయాణికులను దృష్టిలో పెట్టుకొని కూడిన బాధ్యతతో కూడిన విధులు నిర్వర్తించారని ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. అనంతరం డిపో మేనేజర్ తో పాటు తోటి ఉద్యోగులు బంధుమిత్రులు డ్రైవర్ సూర్యుడు భార్య మరియు అరుణమ్మను పూలమాలలు మరియు శాలవాలతో ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగార్జున రెడ్డి, ముస్తఫా, సుమో సీనా, తిరుమలేశు, బాబు, నరసింహులు, హనుమాన్ , ప్రసాద్ తదితరులు పాల్గొనడం జరిగినది.

# అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు ఉంటుంది

**- ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మనం చేసే సర్వీసులో అంకితభావం ఉంటేనే మంచి గుర్తింపు లభిస్తుందని ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో డి ఏ ఓ గా పనిచేస్తున్న రమేష్ బాబు మే 31వ తేదీన పదవి విరమణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీవో సమావేశ కార్యాలయంలో ఆత్మీయ అభినందన సత్కార సభను ఆర్డిఓ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని తహసిల్దార్లు కార్యాలయ సిబ్బంది హాజరై, డీఈవో రమేష్ బాబు తో పంచుకున్న విషయాలను, వారు వ్యక్తికి తెచ్చుకొని, కొనియాడారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి రిటైర్మెంట్ అనేది ఉంటుందని, రిటైర్మెంట్ రోజే ఆ అభినందన సభ నిర్వహణ వారి జీవితములో మరుపురాని రోజు అని తెలిపారు. తన సర్వీసులో చేసిన మంచి పనులు, కార్యాలయ సిబ్బందితో ఉన్నటువంటి సన్నిహిత స్నేహభావం లాంటివి ఎంతో గుర్తింపును తెస్తాయని తెలిపారు. పదవి విరమణ అనేది బాధాకరమైన, తప్పనిసరి అని, రిటైర్మెంట్ అయిన తర్వాత కుటుంబ సభ్యులతో గడిపే అవకాశం పూర్తిగా ఉంటుందని తెలిపారు. రెవెన్యూ డివిజన్లో ఉద్యోగులకు విశ్రాంతి అన్న పదం లేదని, పగలనకా రాత్రనకా చేయాల్సిన ఘటనలు చాలా ఉన్నాయని తెలిపారు. సర్వీసులో బాధ్యతతో కూడిన విధులు నిర్వర్తించినప్పుడే కార్యాలయ సిబ్బంది కూడా తమ సహాయ సహకారాలను అందిస్తుందని తెలిపారు. ఏది ఏమైనా రమేష్ బాబు చేసిన సేవలను వారి సేవలను కొనియాడారు. అనంతరం నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలోని తాసిల్దారులు కార్యాలయ సిబ్బంది, అదేవిధంగా ఆర్డీవో కార్యాలయంలోని అధికారులు సిబ్బంది రిటైర్డ్ అయిన రమేష్ బాబును ఘనంగా సత్కరించారు. అనంతరం రమేష్ బాబు మాట్లాడుతూ నా సేవలను రెవెన్యూ డిపార్ట్మెంట్కు పూర్తిగా వినియోగించడం జరిగిందని, ఇంతటి ఆత్మీయ అభినందన సభను ధర్మవరం ఆర్డీవో ఆధ్వర్యంలో జరుగుట నా అదృష్టమని వారు తెలిపారు. సర్వీసులో తాను ఎవరినైనా బాధపెట్టి ఉంటే అది విధులలో పరంగా ఉంటుందే కానీ, మరొకటి కాదని వారు తెలిపారు. అనంతరం రెవెన్యూ అధికారులు సిబ్బంది రమేష్ బాబుకు పూలమాలలు, బొకేలు, ఘనంగా శాల్వాళ్లతో సత్కరించిన వైనం అందరిని సంతోషపెట్టాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎమ్మార్వోలు అధికారులు సిబ్బంది ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా నిర్మిస్తే కూల్చివేస్తాం

**- నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్**

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** నగర పంచాయతీ పరిధిలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తామని నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని పలు వార్డులలో అక్రమ నిర్మాణాలను ఆయన గుర్తించారు. అనుమతులు తీసుకోకుండా నిర్మించిన వారికి నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో వెలసిన లేఔట్లకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. కొనుగోలుదారులు గుర్తించి ప్లాట్లను కొనుగోలు చేయాలని అనుమతులు లేని లే అవుట్ లలో ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోవద్దని ఆయన సూచించారు. జర్నలిస్ట్ కాలనీలో అనుమతులు లేకుండా కొందరు నిర్మాణాలు చేస్తున్నారని సరైన పత్రాలు చూపించి అనుమతులు తీసుకోవాలని ఆయన అన్నారు. నిర్లక్ష్యం వహిస్తే అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని ఆయన తెలిపారు. రోడ్లను సైతం ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారని రెవిన్యూ అధికారుల సహకారంతో పత్రాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. నకిలీ పట్టాలతో ప్లాట్లు ఆక్రమించి నిర్మించే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకొని



నిర్మాణాలను కూల్చివేస్తామని ఆయన హెచ్చరించారు. రెవెన్యూ అధికారులు ఇంటి పట్టాల సరైనవో కాదు గుర్తించి వారం లోపల తెలపాలని వీఆర్వోను కోరారు. ఇప్పటికే నిర్మించిన గృహాలకు నోటీసులు జారీ చేస్తున్నామన్నారు. 6వ వార్డు కౌన్సిలర్ షబీనా భర్త యాసీన్ అనుమతులు లేకుండా దుకాణ సముదాయాలు నిర్మించారని వాటిని కూడా తొలగిస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవి, టౌన్ ప్లానింగ్ అధికారి చంద్రశేఖర్, నగర పంచాయతీ సిబ్బంది హేమంత్, భాస్కర్, వీఆర్వో రామాంజనమ్మ పాల్గొన్నారు.

## సర్వీస్ ఓట్లు 3 వరకు స్వీకరించబడును

**- ఆర్డీవో అండ్ రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సర్వీస్ ఓటర్లను అనగా ఆర్మీ ఉద్యోగుల ఓట్లు జూన్ మూడవ తేదీ వరకు పోస్టల్ ద్వారా స్వీకరించడం జరుగుతుందని ఆర్డిఓ అండ్ రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈటిపి బిఎంఎస్ (సర్వీస్ ఓటర్లు) మొత్తం 258 మంది ఓటును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వేసుకునేందుకు అనుమతి ఇవ్వడం జరిగిందని. ఈనెల 31వ తేదీ సాయంత్రం వరకు 121 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోస్ట్ ఆఫీస్ రిజిస్టర్ పోస్టు ద్వారా ఆర్డిఓ కార్యాలయానికి అందడం జరిగిందని తెలిపారు. మిలిటరీ ఉద్యోగస్తులు ఆన్లైన్లో నమోదు చేసుకున్న పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులు మాత్రమే స్వీకరిస్తున్నామని తెలిపారు. ఎలక్షన్ ఆదేశాల మేరకే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. వచ్చిన పోస్టల్ బ్యాలెట్ వాటిని ప్రత్యేకమైన ఒక పెట్ట బాక్స్ లో భద్రించి లక్కతో శీలు వేయడం కూడా జరిగిందని తెలిపారు. 24 గంటల పాటు పోలీస్ ఎస్కార్ట్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు అన్నదానం

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, గర్భిణీలకు అన్నదానం నిర్వహించారు. సత్యసాయి సేవాదళ్ శంకరప్ప మాట్లాడుతూ పట్టణానికి చెందిన టిఎన్ వెంకటేష్ కుమార్తె భవ్య సుధా జ్ఞాపకార్థం భవ్య సుధా ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీలకు మరియు రోగులకు వారి వెంట వచ్చిన సహాయకులకు సుమారు 130 మందికి అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్ వెంకటేష్, ఎన్ శ్రీనివాసులు, ప్రభావతి, రమాదేవి, నాగార్జున, కులాసాయి, నితీష్, విక్రమ్ సాయి, తదితరులు పాల్గొన్నారు.



# తెదేపా నాయకులపై దాడి

**-బాధితులను పరామర్శించిన పరిటాల శ్రీరామ్, సత్యకుమార్**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు ముగిసిన వైసీపీ నాయకుల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. రెండు రోజుల క్రితం పట్టణంలోని 27 28 వార్డులలోని టిడిపి నాయకుల పై వైసీపీ నాయకులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంగతి తెలిసిందే. విషయం తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, ఎన్డీఏ ధర్మవరం అసెంబ్లీ అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ దాడిలో గాయపడ్డ 27వ వార్డు తెదేపా నాయకుడు తిరుపాల్ ,28వ వార్డు తెదేపా నాయకుడు కుళ్లాయప్ప తదితరులను పరామర్శించారు. చికిత్స అనంతరం ఇంటి వద్ద కోరుకుంటున్నా టిడిపి నాయకులను వారి కుటుంబాల వద్దకు వెళ్లి పరామర్శించి భరోసా కల్పించారు. వైసిపి నాయకులు బెదిరింపులకు భయపడవద్దని మీకు అండగా ఎన్డీఏ కూటమి ఉంటుందని వారు హామీ ఇచ్చారు. వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమేనని మనపై దాడి చేసిన వారికి చట్టపరంగా గుణపాఠం తప్పదని వారు పేర్కొన్నారు.

## నేడు హనుమాన్ జయంతి మహోత్సవాలు

**-ప్రత్యేక అలంకరణలో చెలిమి ఆంజనేయస్వామి**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన చెలిమి ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. అతి ప్రాచీనమైన దేవాలయంగా పేరుపొందిన చెలిమి ఆంజనేయస్వామి ఆలయాన్ని నూతన అంగులతో పునః ప్రతిష్ఠించారు. స్థానికంగా ఆంజనేయ స్వామి భక్తులు ఏకమై అత్యంత సుందరీకరణతోపాటు స్వామిని కొలిచే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు కల్పిస్తూ ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. జూన్ 1న హనుమాన్ జయంతిని పురస్కరించుకొని భారీ ఎత్తున వివిధ పూజ కార్యక్రమాలు ఆలయ నిర్వహకులు తలపెట్టారు. 200 చరిత్ర గల ఈ ఆలయంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ చెలిమి జీర్ణోద్ధారణ సంఘం, శ్రీ సీతారామాంజనేయ స్వామి మహిళా మండలి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు వేలాదిమంది భక్తాదుల మధ్య నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. జూన్ 1 ఉదయం 7 గంటలకు పంచామృతాభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ 11 గంటలకు మహా మంగళహారతి వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది.

## ముందస్తు అడ్మిషన్స్ చేస్తున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలి

**- ఏఐఎస్ఎఫ్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా పాఠ్య పుస్తకాల పేరుతో వేలాది రూపాయలను వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి అని ఏఐఎస్ఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిని మీనాక్షి దేవికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ముందస్తు అడ్మిషన్స్ పేరుతో లక్షలాది రూపాయలను విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర నుండి వసూలు చేస్తూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. పాఠ్యపుస్తకాల పేరుతో నర్సరీ నుండి పదవ తరగతి వరకు వేలాది రూపాయలను అక్రమంగా దోపిడీ చేస్తున్నటువంటి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పై చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్న ఈ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్ల పేరుతో జిల్లా వ్యాప్తంగా పాఠ్యపుస్తకాల పేరుతో పేద, బడుగు ,బలహీన వర్గాల విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర నుండి లక్షలాది రూపాయలను దోపిడీ చేస్తున్న మండల ఉన్నత విద్యాధికారులు చూసి, చూడనట్టు నిమ్మకు నీరు ఎత్తడంలా ఉండడం చాలా దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకొని ముందస్తు అడ్మిషన్స్, పాఠ్యపుస్తకాల పేరుతో ఫీజులు దోపిడీ చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల పైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా మండల ఉన్నత విద్యాధికారి ఆఫీస్ ముందర అఖిల భారత విద్యార్థి సమాఖ్య( ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్ రెడ్డి, శేషం మహేంద్ర, జిల్లా సహాయ కార్యదర్శి శివ,మూర్తి,పవన్ తదితరులు పాల్గొన్నారు.



## సిగరెట్ పొగ జీవితానికి సెగ

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఆరోగ్యవంతమైన అల వాట్లతో పొగాకు రహి త సమాజ నిర్మాణానికి అన్ని వర్గాల వారు కృషి చేయాలని వైద్యా ధికారి డాక్టర్ భాను ప్రకాష్ పేర్కొన్నారు. ప్రపంచ పొగాకు వ్యతి రేక దినోత్సవం సంద ర్భంగా స్థానిక ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం ఏర్పా టు చేసిన సదస్సులో ఆయన పాల్గొంటూ ప్రసంగిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి కారకాలలో పొగ తాగడం అతి ముఖ్య మైనదని వయోభేదం లేకుండా పొగాకు ఉత్ప త్తుల అలవాట్ల వల్ల అందరి ఆయు ప్రమా ణ సగటు రేటు అవ రోహణ క్రమంలో అతి వేగంగా తగ్గిపోతోంద ని, నిలకడకు, మెరు గుదలకు మంచి ఆరో గ్య అలవాట్లు ఒక్కటే ఉత్తమ మార్గమని తెలిపారు. పొగాకు వాడకం వలన నోటి, ఊపిరితిత్తుల, ప్రేగు, రక్త, గర్భాశయ, మూత్ర సంబంధ, జీర్ణా శయ క్యాన్సర్, దీర్ఘకా లిక వ్యాధులు పక్షవా తం, అంగవైకల్యం, గుండె, వంధ్యత్వం, రక్తనాళాలు గట్టిప డటం వంటి దుష్ప రిణామాలు కలిగే అవకాశం ఉందని హెచ్చరించారు. నివార ణకై వైద్యులు ఇచ్చే మంచి సలహాలు, సూచనలు, ఆరోగ్య అలవాట్లు పాటించా లని సూచించారు. తదుపరి సదస్సుకు హాజరైన వారితో పొగాకు ఉత్పత్తుల వినియోగం నుండి పర్యావరణాన్ని రక్షించుటకై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాను ప్రకాష్, డాక్టర్ కమల్ రోహిత్, సిబ్బంది సుభాషిని, దిల్షాద్, విజయకుమారి, వరలక్ష్మి, సరిత, హెప్సిబా పాల్గొన్నారు.

## ఎంపీడీవో పూల నరసింహులు పదవీ విరమణ

**- ఎంపీడీవోపై పలువురు ప్రశంసలు.. సన్మానం కార్యక్రమం**



తనకల్లు, మేజర్ న్యూస్ :తనకల్లు మండలం ఎంపీడీవో గా పనిచేస్తున్న పూల నరసింహులు, ఈఓఆర్డి ఆనందయ్యలు శుక్రవారం పదవి విరమణ పొందారు. ఈ సంద ర్భంగా మండల కేంద్రంలోని ఎస్ ఎం ఎన్ ఫంక్షన్ హాల్లో పదవి విరమణ ఆత్మీయ అభి నందన సభ నిర్వ హించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ 42 సంవత్సరాలు వృత్తినే దైవంగా భావించి అంకితభావంతో ఒడిసి తదితర మండలాలలో పని చేశారని తెలిపారు. మరి కొంతమంది ఆయన సేవలను కొని యాడారు. ఇరువురు అధికారులు మండల ప్రజలకు అందించిన సేవలను పలువురు కొనియాడారు. పదవి విరమణ అనంతరం వారు ఆరోగ్య వంతులుగా కుటుంబ సభ్యులతో గడపాలని మనసారా ఆకాంక్షిస్తున్నట్లు పలువురు తెలియ జేశారు. ఈ కార్య క్రమంలో కదిరి ఇన్చార్జ్ ఎంపీడీవో అంజనప్ప, మండల అధికారులు నాయకులు, వ్యవ సాయ అంగన్వాడి, ఆరోగ్య, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీకి సాధన స్కూల్ విద్యార్థినులు ఎంపిక..

కదిరి, మేజర్ న్యూస్: ఆంధ్ర క్రికెట్ సంఘమా ఆధ్వర్యంలో జూన్ 1 నుండి 6వ తేదీ వరకు నెల్లూరులో ప్రారంభం కానున్న అంతర్ జిల్లాల అండర్ 15 మహిళా క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనే ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టుకు కదిరి పట్టణంలోని సాధన స్కూల్ కి చెందిన విద్యార్థినిలు ఎంపిక య్యారు. జంపికైన వారిలో నిత్య రెడ్డి కేఎస్ ఉస్నారా, తేజస్వినిలు ఉన్నారు. వీరి ఎంపిక పట్ల ప్రిన్సిపాల్ సాదిక్ భాష , కరస్పాం డెంట్ గౌస్ పీరా, పిఈటి కేఎ సుధాకర్, కోచ్ నజీర్ అహ్మద్లు అభినందనలు తెలియజేశారు.



# జూన్ కటకట...

- విద్యార్థులు తల్లిదండ్రులకు భారంగా మారిన జూన్ మాసం...
- విద్యాసంవత్సరం ప్రారంభం అవుతుండడంతో స్కూల్ ఫీజు పుస్తకాల కొనుగోలు అధిక భారం
- అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు..
- గడువు ఇవ్వకుండా 50 శాతం ఫీజులు ఒకేసారి చెల్లించాలని హుకుం...
- ఫీజుల రాబందులపై చర్యలు తీసుకొని విద్యాశాఖ అధికారులు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జూన్ కటకట.. ఔను.. విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుండడంతో జూన్ మాసం విద్యార్థుల తల్లిదండ్రుల పాలిట పెనుబారంగా మారింది. స్కూల్ ఫీజులు.. పుస్తకాల కొనుగోలు.. యూనిఫాంలు కొనాలంటే విద్యార్థుల తల్లిదండ్రుల తల ప్రాణం తోకకు వస్తోంది. ఇక అధిక ఫీజులు వసూలు చేసే కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యా సంవత్సరం ప్రారంభంలోనే 50% ఫీజు ఒకేసారి చెల్లించాలని డిమాండ్ చేస్తుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు. కరవుకు కణాచి అయిన ఉమ్మడి అనంత జిల్లా విద్యార్థుల పాలిట ఫీజుల రాబందులుగా వ్యవహరిస్తున్న కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థలపై విద్యాశాఖ అధికారులు ఎనలేని ప్రేమ చూపుతుండడం సిగ్గుచేటు. ఫీజుల చెల్లింపునకు వెసులుబాటు కల్పించే విధంగా విద్యాశాఖ అధికారులు వ్యవహరించకపోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు అధిక ఫీజులను వసూలు చేస్తున్న విద్య సంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

### విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతో బరితెగిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు..

**- ఏ ఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుళ్లాయి స్వామి..**



కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యా సంవత్సరం ప్రారంభమైతనే లక్షల రూపాయ లు వసూలు చేస్తూ స్కూల్ ఓపెనింగ్ సమయంలోనే 50% ఫీజు చెల్లించాలని కార్పొరేట్ విద్యాసంస్థలు తల్లితండ్రులను డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా పుస్తకాల రూపంలో కూడా ఇప్పుడే కొనుగోలు చేయాలని విద్యార్థుల తల్లితండ్రులను ఇబ్బందులకు గురి చేస్తు న్నారు.. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు 50% ఫీజు కడితేనే విద్యాసంస్థలలోకి ఎంట్రీ అంటున్న విద్యాసంస్థలపైన చర్యలు తీసు కోవాలని ఏఐఎస్ఎఫ్ గా డిమాండ్ చేస్తున్నాము లేని పక్షంలో ఆం దోళన కార్యక్రమాలు శ్రీకారం చుడతామని కార్పొరేట్ విద్యాసం స్థల ను ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుళ్లాయి స్వామి హెచ్చరించారు

## మూడు దశాబ్దాలకు పైగా కృషీవలుడు దినేష్



కదిరి, మేజర్ న్యూస్: ప్రకృతి వ్యవసాయం సాధనలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో దినేష్ మూడు దశాబ్దా లకుపైగా విశేషమైన కృషి చేయడం జరిగింది. శుక్రవారం కదిరి కుమ్మరి వాండ్లపల్లిలో కలవారి చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ సందర్శించిన బిజెపి ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి వారితో కలిసి ప్రకృతి వ్యవ సాయం వస్తున్న సవాళ్లు రైతులకు చేరు కోదల్సిన మార్గాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. వారి అను భవాలను, సమాజంలో ఆహారం పైన ప్రజలకు కల్పించాల్సిన అవగాహన ఇతర అంశాల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి శాలువతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానంగా కొన్ని ముఖ్యమైన అంశాలు ఈ ప్రాం తంలోని రైతులు వేరు శనగ పంటను విపరీ తంగా వేయడం పంటకు కావలసిన టువంటి రసాయ నాలు వ్యతిరేకంగా భూమిపై చల్లడం వలన భూమి లోపల పోషకాలను నశించిపోయాయి. గతంలో ఒక ఎకరం వేరుశనగ పంట కు 30 సెర్లు విత్తనాలు వేసేవాళ్ళని, రైతుల ఆదాయం కోసం వాటిని 60 సేర్లు విత్తనాలకు పెంచారు కానీ పంటకు కావల సినటువంటి ఎరువు లను సత్తువను చేయడం మర్చి పోయారని, దాంతో వేరుశనగ పంట 30 బస్తాల నుండి 8 బస్తాలకు దిగుబడి దిగిపోయిందని ఆవే దన వ్యక్తం చేశారు. వేరుశనగలు అంతర్పంట, పంట మార్పిడి ద్వారా చిరుధాన్యాలు వేయడంతో భూసారం పెరిగి రైతులకు ఆదా యం వచ్చే విధంగా వేరుశనగ పంట పండు తుందని తెలియజే శారు. వేరుశనగ విత్తనాలు సబ్సిడీపై ఇచ్చిన విధంగానే చిరుధాన్యా లను రైతులకు సబ్సిడీలపై పంట వేసుకున్నందుకు ఇవ్వాలని ఈ సంద ర్భంగా శరత్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామాంజుల రెడ్డి, గంగాధర్, శ్రీనాథ్ రెడ్డి,రమేష్ బాబు, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాహక్కు చట్టం అమలుకు పటిష్ట చర్యలు చేపట్టాలి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రవేట్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల యాజమాన్యం విద్యా హక్కు చట్టాన్ని పక్కాగా అమలు చేసేలా మండల విద్యాశాఖ అధికారి పటిష్ట చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధార్థ్ డిమాండ్ చేశారు. శు క్రవారం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు విలేకరులతో మాట్లాడారు. ప్రవేట్ విద్యాసంస్థలు నిబంధనలను తుంగలోకి తొక్కి అక్రమ అడ్మిష న్లకు తెరతీశాయని, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ అడ్డంగా దోచేస్తున్నారని మండిపడ్డారు. ప్రవేట్ ఆంగ్ల మాధ్యమం పాఠశాల యాజమాన్యాలు విద్యా హక్కు చట్టాన్ని నీరుగా ార్చి, యదేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ప్రవేట్ పాఠశాలలు నిబంధనల కు విరుద్ధంగా ముందస్తు ప్రవేశాలు కొనసాగిస్తున్నా విద్యాశాఖ అధికారులు తమకు ఏమీ తెలియనట్లు గా ప్రేక్షక పాత్ర పోషిస్తున్నా రని తెలిపారు. ప్రవేట్ విద్యాసంస్థలు వ్యాపార కేంద్రాలుగా దర్శనమి స్తున్నాయని, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, బూట్లు, తదితరాలను విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దొరికిన కాటికి దోచుకుం టున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా హక్కు చట్టాన్ని గాలికి వదిలేసి అక్రమాలకు పాల్పడుతున్న ప్రవేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. లేదంటే అన్ని విద్యార్థి సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతావని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధార్థ హెచ్చరించారు.

# కౌంటింగ్ కేంద్రాల్లో ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలి

**– అధికారులు ముందు చూపుతో పని చేయాలి – జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి వినోద్ కుమార్.వి**



అనంతపురం, మేజర్ న్యూస్ :సాధారణ ఎన్నికల దృష్ట్యా కౌంటింగ్ కేంద్రాలలో ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి సాధారణ ఎన్నికలు – 2024 కౌంటింగ్ నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికారులు, ఏఆర్ఓలు, నోడల్ అధికారులు, తహసీల్దార్ లు, కౌంటింగ్ సిబ్బందితో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ కౌంటింగ్ కోసం అధికారులు ముందు చూపుతో పని చేయాలని, కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు ఎలాంటి పెండింగ్ ఉంచరాదన్నారు. కేంద్రాల్లో వేగవంతంగా పనులు జరగాలని, పనుల పూర్తిపై స్పష్టతతో ఉండాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో ఐటి ఇన్ఫ్రాస్ట్రక్చర్, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, టవర్ ఏసీలు, లైట్స్, వైట్ బోర్డులు, కంప్యూటర్లు, ల్యాప్టాప్స్, జనరేటర్స్, పవర్ బ్యాకప్స్, చైర్స్, కుర్చీలు, ట్రేస్, బకెట్స్, టబ్స్, డ్రమ్స్, తదితర అన్ని రకాల ఏర్పాట్లు వెంటనే చేపట్టాలన్నారు. మెటీరియల్ అంతా కౌంటింగ్ కేంద్రాల్లో సిద్ధంగా పెట్టుకోవాలన్నారు. వీవీప్యాట్ కౌంటింగ్ బూత్ ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు అమర్చాలని సూచించారు. కౌంటింగ్ నేపథ్యంలో నగరంలో ఏర్పాటు చేస్తున్న 225 సీసీ కెమెరాల ఏర్పాటు వెంటనే పూర్తి కావాలని, వాటి ఫీడ్ జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ తో పాటు పోలీస్ కంట్రోల్ రూమ్, జేఎన్టీయూలో కూడా ఇవ్వాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో ఫైర్ సేఫ్టీ మిషన్స్, ఫైర్ సేఫ్టీ టీమ్లను నియోజకవర్గాల వారిగా ఏర్పాటు చేయాలని, కేంద్రాల వద్ద షాడో పార్టీలను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి బ్లాక్ కి శానిటేషన్ అధికారులను, సిబ్బందిని నియమించాలన్నారు. నియోజకవర్గానికి ముగ్గురు వీడియో గ్రాఫర్లను నియమించాలని, వారికి ఐడి కార్డులు ఇవ్వాలన్నారు. నియోజకవర్గస్థాయిలో అభ్యర్థులు / ఏజెంట్లతో కౌంటింగ్ పై రిటర్నింగ్ అధికారులు సమావేశం నిర్వహించాలని, వారికి కౌంటింగ్ ఐడి కార్డుల కోసం శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేయాలన్నారు. అన్ని కౌంటింగ్ కేంద్రాల్లోనూ ఏర్పాట్లు వెంటనే పూర్తి కావాలన్నారు. కౌంటింగ్ సమయంలో భోజన ఏర్పాట్లు చక్కగా చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ పెట్టాలని, మంచిగా, ఓపికతో మాట్లాడే వారిని అక్కడ నియమించి అవసరమైన సమాచారం ఇవ్వాలన్నారు.

కలెక్టరేట్లో మీడియా సెల్ ఏర్పాటు చేయాలి..

కౌంటింగ్ నేపథ్యంలో అనంతపురం కలెక్టరేట్లో మీడియా సెల్ ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ ఇంచార్జ్ ని, సిబ్బందిని నియమించాలన్నారు. కౌంటింగ్ ఫలితాలను ఎప్పటికప్పుడు వెల్లడించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జేఎన్టీయూలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, ఫోన్, ఫ్యాక్స్ కనెక్షన్ ఉండాలని ఆదేశించారు. ఏర్పాట్లన్నీ సకాలంలో పూర్తి చేయాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, రిటర్నింగ్ అధికారులు రాణి సుస్మిత, వి.శ్రీనివాసులు రెడ్డి, వసంతబాబు, వెన్నెల శ్రీను, జి.వెంకటేష్, కరుణకుమారి, శిరీష, పార్లమెంటరీ నియోజకవర్గం ఏఆర్ఓ రమేష్ రెడ్డి, నోడల్ అధికారులు ప్రభాకర్ రావు, చౌదరి, ఉమామహేశ్వరమ్మ, మధుసూదన్, ఓబుల్ రెడ్డి, రఘునాథరెడ్డి, బసవరాజు, గురుస్వామిశెట్టి, అప్పాజీ, శోభారాణి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, ఏవో అంజన్ బాబు, పాల్గొన్నారు.

## కౌంటింగ్ ప్రక్రియలో తప్పులు జరిగితే

# కఠిన చర్యలు తీసుకుంటాం..

**– జాయింట్ కలెక్టర్, ఉరవకొండ రిటర్నింగ్ అధికారి కేతన్ గార్గ్**

అనంతపురం మేజర్ న్యూస్: కౌంటింగ్ ప్రక్రియలో ఎటువంటి తప్పులు జరిగినా కఠినమైన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ , ఉరవకొండ రిటర్నింగ్ అధికారి కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో ఉన్న అడ్మిన్ బ్లాక్ లో ఏర్పాటు చేసిన ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గం కౌంటింగ్ కేంద్రంలో కౌటింగ్ విధులు కేటాయించిన కౌంటింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ , ఉరవకొండ రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ , ఈటీవీ బిఎస్ ఓట్లను ఏ విధంగా లెక్కింపు చెయ్యాలి అనేది వివరించారు. కౌంటింగ్ సిబ్బంది అందరూ కూడా సరైన సమయంలో కౌంటింగ్ కు హాజరు కావాలని, తప్పక గుర్తింపు కార్డు ధరించి విధులకు హాజరు కావాలని, మొబైల్ ఫోన్ లు అనుమతించరన్నారు. మొదట పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ జరుగుతుందని, ఈ ఓట్ల లెక్కింపుకు అదనపు రిటర్నింగ్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. తరువాత ఈటి పిబి ఎస్ ఓట్ల స్కానింగ్ మొదలు అవుతుందన్నారు. మొత్తము ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గంనకు 18 కౌంటింగ్ టేబుల్స్, 15 రౌండ్స్ ద్వారా , పార్లమెంట్ నియోజకవర్గంనకు సంబంధించి 14 కౌంటింగ్ టేబుల్స్, 18 రౌండ్స్ ద్వారా కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో విధులు కేటాయించిన ప్రతి ఒక్క సిబ్బందితో మాట్లాడి వారి విధుల గురించి అడిగి తెలుసుకుని వారికి ఉన్న సందేహాలను రిటర్నింగ్ అధికారి నివృత్తి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని తహశీల్దార్లు, ఎంపిడిఓలు, కౌంటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.




## విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలి



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలం పాలసముద్రం సాములపల్లి క్రాస్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో పేదలు ఇల్లు కట్టుకొని నివాసం ఉన్న ప్రాంతంలో గత 10రోజుల క్రితం కరెంటు సౌకర్యం ఏర్పాటు చేయాలని పేదలు సంబంధిత విద్యుత్ అధికారులు మరియు మండల అభివృద్ధి అధికారికి విజ్ఞప్తులు చేయడం జరిగింది. విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని మండల విద్యుత్ అధికారులకు మండల అభివృద్ధి అధికారి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎంపీడీవో ఆదేశాల ప్రకారం తక్షణ విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని శుక్రవారం వ్రాతపూర్వకంగా పేదల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని ఇండ్ల స్థలాల సాధన పోరాట కమిటీ మరియు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల విద్యుత్ కార్యాలయం నందు జయచంద్ర రెడ్డికి ఇవ్వడం జరిగింది. అర్జీని స్వీకరించిన అనంతరం విద్యుత్ మండల ఏఈకి ఫోన్ ద్వారా సమాచారం తెలియజేయడం జరిగింది. విద్యుత్ లైన్ ఏర్పాటు కోసం అవసరమైన నగదును గ్రామపంచాయతీ సిబ్బంది లేదా వ్యక్తులు చెల్లించాలని అదేవిధంగా లైన్ ఏర్పాటు కోసం ఎన్ఓసి ఇస్తే విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. అందుకు బదులుగా సిపిఎం పార్టీ మరియు ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ విద్యుత్తు లైన్ ఏర్పాటు కోసం ఏమి అవసరమో వాటిని రాతపూర్వకంగా ఇవ్వాలని అడగడం జరిగింది. అందుకు ఏఈ మాట్లాడుతూ 5వ తేదీ లోపల రాతపూర్వకంగా ఇస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్దన్న, ఇండ్ల స్థలాల సాధన పోరాట కమిటీ నాయకులు అంజనాదేవి, స్వర్ణలత, నంజుండప్ప, రామాంజినమ్మ పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, రాయదుర్గం ఇన్‌చార్జ్,
రాయదుర్గం టౌన్, రాయదుర్గం రూరల్,
పుట్టపర్తి రూరల్, కొత్త చెరువు,
యల్లనూరు, పెద్దపప్పూరు, పుట్లూరు,
పెద్దవడుగూరు, యాడికి.

## ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : జనసేవ సొసైటీ ఫౌండర్ ఆదిశేష జన్మదినం సందర్భంగా శ్రీ విశ్వ విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ సింగంశెట్టి విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం కిమ్స్ సవేరా హాస్పిటల్ వారి చేత మరియు ఉచిత కంటి వైద్య ఆపరేషన్ శిబిరం శాంతిరాం హాస్పిటల్ కర్నూల్ వారిచే నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో 150మందికి పరీక్షలు చేయించుకోగా కంటికి సంబంధించి 25మంది గుండెకు సంబంధించి 35 మందికి పరీక్షలు నిర్వహించి వారిని ఆపరేషన్ నిమిత్తం తీసుకు వెళ్లడం జరిగినది. వీరందరికీ ఉచితంగా ఆపరేషన్ నిర్వహించి తిరిగి వారి ఇళ్లకు చేర్చబడును. క్యాంపులో పాల్గొన్న వారందరికీ భోజన వ్యవస్థ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. సేవా కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఆదిశేషు జన్మదిన కార్యక్రమాన్ని ఒక సేవా కార్యక్రమం ద్వారా నిర్వహించి సాయంత్రం ఐదు గంటలకు జరిగే పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ సాధించిన విద్యార్థులకు బెస్ట్ లెజెండరీ అవార్డ్స్ అందజేస్తూ స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులకు ఈ సందర్భంగా శాలువాతో సన్మానించడం జరిగినది. జన సేవా సొసైటీ మెమొంటో కూడా వారందరికీ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రమేష్, సరస్వతి విద్యా మందిరం కమిటీ కార్యదర్శి పవన్, కసాపురం రామాంజనేయులు, కప్పట్రాళ్ల కోటేశ్వరరావు, రైల్వే రిటైర్డ్ ఆర్పిఎఫ్ జనసేన సొసైటీ కార్యకర్తలు వీరాంజనేయులు, తరుణ్, నరసింహులు, విశ్వవిజ్ఞాన్ స్కూల్ ఉపాధ్యాయులు నాగమణి, వసంత, జ్ఞానేశ్వరి జైష్ణవి చరణ్ నవనీత శ్రీ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్న గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం డాక్టర్లకు సన్మానించారు

## ఘనంగా వెంకటేశ్ పుట్టినరోజు వేడుకలు

గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో గత 20 సంవత్సరాలుగా దళిత జాతి హక్కుల కొరకు రిజర్వేషన్లు వర్గీకరణ సాధన కొరకు అనేక పోరాటాలు చేస్తూ, అనేక సార్లు పోలీస్ స్టేషన్కు జైలుకు వెళ్లి వచ్చి దళితుల అభివృద్ధి ఆత్మ గౌరవమే ఆశగా, విధిగా పని చేసిన వ్యక్తి వెంకటేశ్ మాదిగ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో దళిత సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గంలో అనంతపురం జిల్లాలో తన వంతు బాధ్యతలు నిర్వహిస్తూ నిస్వార్ధంగా ఈరోజుకి సొంత ఇల్లు లేకుండా దళితుల మీద దాడులు జరిగినప్పుడు గ్రామాలకు వెళ్లి భూస్వాములతో పెత్తందారులతో పోరాటం చేస్తే దళితుల పక్షాన నిలబడి అనేక సవాళ్లను ఎదుర్కొని కేసులు కట్టించడం జరిగిందన్నారు. అనంతరం వెంకటేష్ మాదిగ మాట్లాడుతూ ఈరోజు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలో దేశంలో ఏవైనా హక్కులు అనుభవిస్తున్నారు, ఇలాంటివి నిర్వహించు కుంటున్నారంటే అది కేవలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలో ఇచ్చిన హక్కులు, స్వేచ్ఛ అని కొనియాడారు.

## నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : అక్రమ అడ్మిషన్లు చేపడుతున్న నారాయణ పాఠశాలను ఇటీ వల డిఇఓ చేయడం జరిగిందని, ఆ పాఠశాలను ఏడాది పాటు సీజ్ చేయాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాంప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు. అలాగే పట్టణంలో కొన్ని పాఠశాలలు అడ్మిషన్లను కొనసాగిస్తున్నాయని వాటిపై సైతం చర్ల తీసుకోవాలన్నారు. వేలాది రూపాయలు విద్యార్థులు తల్లిదండ్రుల నుండి వసూళ్లకు పాల్పడుతు న్నారని వారిపై సైతం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.